

ఉత్తరద్వారంలో శ్రీమహా విష్ణువుగా దర్శనమిచ్చిన యాదగిరీశుడు

భక్తి పారవశ్యంతో పులకరించిన యాదగిరి

తరలివచ్చిన ముక్కోటి దేవతలు

కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం


భక్తుల సేవలో తరించిన అధికార యంత్రాంగం

ప్రత్యేక సౌకర్యాలు కల్పించిన ఈవో భాస్కరరావు


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 11, జనవరి 2025 16 పేజీలు

# ఆద్యంతం అమోఘం



2 లో..





యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి సన్నిధిలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీస్వామి వారి శుక్రవారం ఉదయం ఉత్తర రాజగోపురం నందు శ్రీమహావిష్ణువుగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తుల దర్శనార్థం విచ్చేసారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి



2 లో..

## చేసిన ఆరోపణలు రుజువు చేస్తే

# రాజీనామా చేస్తా

**నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకో**

**గొంగిడి సునీతకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్**

భువనగిరి, జనవరి 10 ప్రభాతవార్త

ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.? అని ప్రభుత్వ విప్పు బిల్లు ఐలయ్య మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని దాతరపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా విలేకరుల అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పందించారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై ఘాటైనా ఆరోపణలు చేయడంతో పాటు చేసిన ఆరోపణలు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) : బతుకు తెరువు నిమిత్తం వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. ఉపాధి నిమిత్తం పక్క రాష్ట్రమైన ఒడిస్సా నుండి ప్రైవేటు బస్సులో బయలుదేరిన వారు అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులుగా మారారు. గాఢ నిద్రలో ఉన్న వారు జరిగిన ప్రమాదంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రయాణంలో ఉన్న సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో ఏమి జరిగిందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ ట్రావెల్స్ తీవ్రస్థాయి లో దెబ్బతింది. బస్సు ముందు భాగమంతా నుజ్జు నుజ్జు అయింది. ఒడిస్సా నుండి హైదరాబాదుకు వెళ్తున్న ప్రైవేటు బస్సు సూర్యాపేట జిల్లా చివ్వెంల ఐలాపురం వద్ద ఆగి ఉన్న లారీని వెనక నుండి బలంగా ఢీకొట్టడంతో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్ తరలించారు. మరో 17 మందికి గాయాలు కావడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు.



2 లో..

# ఘోర.. రోడ్డు ప్రమాదం



## ఐదుగురు మృతి

మృతి చెందిన ఐదుగురు ఒరిస్సా రాష్ట్ర వాసులుగా గుర్తించారు. అదేవిధంగా పరిస్థితి విషమంగా ఉన్నవారికి హైదరాబాదులో చికిత్స చేయిస్తున్నారు. ఒడిస్సా నుండి

నలుగురి పరిస్థితి విషమం

17 మందికి తీవ్ర గాయాలు

ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీ కొట్టిన ప్రైవేట్ బస్సు

మృతులంతా ఒడిస్సా రాష్ట్ర వాసులుగా గుర్తింపు

# ఆధ్యాంతం... అమోఘం



సఫలీకృతులయ్యారు. భక్తులందరూ వేకులజామునే దేవస్థానం వద్దకు చేరుకుని సాంస్కృతిక కార్యక్రమాలను, శ్రీస్వామి వారి వేదఘోషను జపిస్తూ ఎదురుచూస్తుండగా సరిగ్గా 5.30 నిమిషాలకు శ్రీస్వామి వారు ఉత్తరరాజగోపురం తలుపులు తెరుచుకుని దర్శనమిచ్చారు. ఒక్కసారిగా భక్తులందరూ భక్తిపారవశ్యంతో స్వామి వారిని కన్నులారా దర్శించి పులకరించి తన్మయత్వం చెందారు. యాదగిరీషుని నామస్మరణతో యాదగిరి పుణ్యక్షేత్రం మారుమ్రోగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 2 గంటలకు ఆలయం తెరవగా, 2.30 గంటల వరకు సుప్రభాత సేవను నిర్వహించారు. 2.30 గంటల నుంచి 3 గంటల వరకు ప్రాతఃకాల తిరువారాధన, 3 గంటల నుంచి 3.30 గంటల వరకు తిరుప్పావై సేవాకాలం, 3.30 గంటల నుంచి 4.15 గంటల వరకు బాలభోగం, ఆరగింపు, 4.15 గంటల నుంచి 5.15 గంటల వరకు శ్రీస్వామి వారిని అలంకారం నిర్వహించారు. ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనం, మంగళవాయిద్యాం (వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా) చరుర్వేద వేదపారాయణం, వైకుంఠ ఏకాదశి విశిష్టత ఉపన్యాసం నిర్వహించారు. అదేవిధంగా ఉదయం 6.30 గంటల నుంచి 7.45 గంటల వరకు దేవస్థానంలోని మాఢవీధుల్లో తిరువీధి సేవా నిర్వహించారు. 8 గంటల నుంచి 9.30 గంటల వరకు అధ్యయనోత్సవ పుర వీధి సేవ, ఉదయం గంటల నుంచి 12.30 గంటల వరకు సర్వ దర్శనములు, ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు స్వామి వారికి అధ్యయనోత్సవ తిరుమంజనం స్నపనం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12.30



గంటల నుంచి 1.30 గంటల వరకు శ్రీస్వామి వారికి మధ్యాహ్న రాజభోగం, మధ్యాహ్నం 1.30 గంటల నుంచి యధావిధిగా నిత్యకైంకర్యలను చేపట్టారు. ఉత్తర ద్వార దర్శనం వేడుకలో ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఉన్నతాధికారి క్రిష్ణభాస్కర్, జడ్చర్ల శాసనసభ్యుడు అనిరుద్ధ్‌రెడ్డి, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, దేవస్థాన సిబ్బంది స్వామి వారిని దర్శించుకున్నారు.

అదేవిధంగా దేవస్థానం అనుబంధ ఆలయమైన పాతగుట్ట నందు వైకుంఠ ఏకాదశి పర్వదిన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సాయంకాలం అధ్యయనోత్సవాలలో భాగంగా ద్రావిడ ప్రబంధ సేవా కాలం పారాయణిక స్వాములచే నిర్వహించారు. అర్చకస్వాములు శ్రీస్వామి వారిని విష్ణుమూర్తిగా అలంకరణ గావించి మత్స్యవతార శేవలో ఆగమ శాస్త్రనుసారంగా తిరుమాఢవీధులలో పుప్పొట్టు శేవగా ఊరేగింపు వేడుక నిర్వహించారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలో ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాదుకు వెళ్తున్న సిజి 17 కె ఎస్ 77 19 నంబర్ గల ప్రైవేట్ బస్సులో సుమారు 32 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఒడిస్సా నుండి బయలుదేరిన బస్సు సూర్యాపేట, ఖమ్మం జాతీయ రహదారిపై చివ్వెంల మండలం ఐలాపురం స్టేజి వద్ద ఆగి ఉన్న లారీని వెనకనుంచి బస్సు బలంగా ఢీ కొట్టింది. శుక్రవారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటు చేసుకున్న నేపథ్యంలో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారు. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో అవాక్కయ్యారు. జరిగిన సంఘటనను పరిశీలిస్తే బస్సు వేగంగానే ఢీకొట్టుకున్నట్లు అర్థమవుతుంది. ఒకవైపు మంచు కూడా కురుస్తుంది. మరోవైపు బస్సు వేగంగా వస్తున్నట్లు జరిగిన ప్రమాదము ద్వారా తెలుస్తుంది. మృతులంతా ఒడిస్సా రాష్ట్రంలోని జైన పూరి కి చెందిన వారిగా పోలీసులు గుర్తిం చారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ సునీల్ కొరడ (37), ప్రయాణికులు హరిజన్(51), సుల హరిజన్(46), సునామని హరిజన్(61), ప్రత్యూ ష ప్రభాత్ హరిజన్(17) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను వెంటనే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసు పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉన్న నలుగురిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా గాయపడ్డ 17 మంది సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇది ఇలా ఉండగా సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను, కారణాలను సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవిని అడిగి తెలుసుకున్నారు. తిరిగి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. పలు సూచనలు చేశారు. రూరల్ సీఐ రాజశేఖర్ కూడా సంఘటనా స్థలాన్ని సందర్శించారు.

కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చివ్వెంల ఎస్సై మహేశ్వర్ తెలిపారు. బతుకుతెరువు నిమిత్తం వెళ్తున్న వారు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడంతో చూసేవారి హృదయాలను కలి చి వేసింది. జరిగిన ప్రమాదం దావానంలా వ్యాపించడంతో చుట్టుపక్కల వారు తండోపతండాలుగా తరలివచ్చారు. జరిగిన సంఘటనను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడో పుట్టి బతుకుతెరువుకు కోసం వెళ్తున్న వారు మృత్యు కౌగిలికి చేరుకోవడం పట్ల పలువురు విలపించారు.

## మేళ్లచెరువులో పరమ అద్భుతంగా ఉత్తర ద్వారదర్శనం

మేళ్లచెరువు జనవరి 10 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా గ్రామ ప్రజలంతా వేలాది మంది భక్తులచే ఉత్తర ద్వార దర్శన మహోత్సవ కార్యక్రమాలు పరమ అద్భుతంగా జరిగాయి. దాదాపుగా గ్రామంలోని ప్రజలంతా ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. 26వ తిరుప్పావై పాశురపఠనములు, పారాయణములు, అభిషేకములు, హారతులు,



పల్ల కీ సేవలు, ప్రత్యేక ముక్కోటి ఏకాదశి పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసి యున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, రామాపురంలో వేంచేసియున్న రామాలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి,నా గెల్ల శంభిరెడ్డి,ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు,కొం కపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకటకేశ వాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మినర్సి ంహాచార్యులు, జోష్యుల శ్రీరామ చంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకట నారాయణ, వామదేవ శివాచార్య,బొర్రా రాజగోపాలం, మా రేపల్లి పవన్ కుమారా చార్యులు, చీమలకొ ండ నాగవర ప్రసాదశాస్త్రితోపాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## చేసిన ఆరోపణలు రుజువు చేస్తే రాజీనామా చేస్తా

(మొదటి పేజీ తరువాయి..)

రుజువు చేయకపోతే రాజకీయ సన్యాసం పుచ్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గం లో బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు పేరు మార్చినారన్నా రు.కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదని, బీర్ల అయిలయ్య బినామీలు ఎవరో నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు.150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లు ఒక్కటి ఉన్నా రాజీనామా చేస్తా,నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటవా.?న ని బీర్ల ఐలయ్య గొంగిడి సునీతనుప్రశ్నించారు.కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే ప్రశ్నించా,బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాధరణ చూసి గొంగిడి సునీత ఓర్వడం లేదని,దమ్మొంటే చేసిన ఆరోపణలను పది రోజుల్లో నిరూపించాలని, నేను చేసిన సవాల్ ను స్వీకరించి గొంగిడి సునీత బహిరంగ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా శివపార్వతుల రథోత్సవం, గ్రామోత్సవం

మేళ్లచెరువు జనవరి 10 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామి వారి ఆలయం నుంచి శుక్రవారం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాల్లో భాగంగా శివపార్వతుల రథోత్స వం, గ్రామోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. పురవీధుల్లో భజన కోలాటములతో శివపార్వతుల ఊరేగింపు కార్య క్రమాలు కన్నుల పండువగా జరిగాయి. గ్రామ ప్రజలంతా శివపార్వతులను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సి ంహారెడ్డితోపాటు ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన వైష్ణవాలయాలు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ప్రజలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువ జామున తలంటు స్నానాలు ఆచరించి వైష్ణవాలయాలను సందర్శించారు. ఇతర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు. సూర్యాపేట జిల్లాలోని మఠంపల్లి శ్రీ లక్షీమీనరసింహస్వామి ఆలయంలో, సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, మేళ్లచెరువు మండల కేంద్రంలో, కోదాడ శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో పెద్ద ఎత్తున భక్తులు ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. ఆలయాల కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ముందుగానే భక్తుల రద్దీ ఉంటుందని గుర్తించిన ఆలయాల కమిటీ సభ్యులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. సూర్యాపేట సమీపంలో పిల్లలమర్రి గ్రామంలో కూడా ముక్కోటి ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నల్లగొండ రామగిరి లోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అంబరాన్ని అంటాయి. శ్రీ మహావిష్ణువు ముక్కోటి దేవతలతో భూలోకం నుండి భూమి పైకి వచ్చిన నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో వైష్ణవ ఆలయాలకు తరలివచ్చి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. ముక్కోటి ఏకాదశి ప్రాధాన్యతను ఆలయాల అర్చకులు తెలియజేశారు. మఠంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గరుడ వాహన సేవ, వైకుంఠ ద్వార దర్శనం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో ఏకాదశి వేడుకలు అంబరాన్ని అంటాయి. ధనుర్మాస వేడుకల సందర్భంగా వైష్ణవాలయాలను సందర్శించిన మహిళలు గోదాదేవికి మంగళ హారతులతో నీరాజనం పలికారు. అమ్మవారికి గాజులు వస్త్రాలు పండ్లు సమర్పించారు. ఈ క్రమంలోనే ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొని భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు. మహిళల పాటలతో ఆలయాలు మారుమోగాయి. తులసి కోటల వద్ద కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు జాగరణ పాటించారు. ఆలయాల్లో పూజా కార్యక్రమాలు పూర్తవగానే తీర్థప్రసాదాల వినియోగంతో వేడుకలు ముగించారు.

# గ్రేట్ వే పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జనవరి 10:*

మండల కేంద్రంలోని స్థానిక గ్రేట్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి సంక్రాంతి సెలవు లను ప్రకటించిన నేపథ్యంలో ప్రిన్సిపాల్ బ్రహ్మచారి ఆధ్వర్యంలో పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో హరిదాసు, గంగిరెద్దు, వివిధ సాంప్రదాయ పద్ధతులలో వేష ధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులచే ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మచారి మాట్లాడుతూ రైతులు భోగి భాగ్యాలతో సకల సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రైతులకి పంట చేతులకు వచ్చే సమయం కావడంతో భోగి సంక్రాంతి కనుమలను ఘనంగా నిర్వహించుకుంటారని సూర్యుని యొక్క గమనం దక్షిణాయనంనుండి ఉత్తరాయణంలోకి ప్రవేశించే రోజునే సంక్రాంతి పండుగ నిర్వహిస్తారని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇటీవల పాఠశాలలో నిర్వహించిన ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలలో ఉత్తమ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు లక్ష్యంతో చదవాలని రానున్న కాలమంతా పరీక్షా సమయము అని పదో తరగతి విద్యార్థు లకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి తల్లి




దండ్రులకు మరియు ఉపాధ్యాయులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి భోగి మంటలు వేసి ఆనందోత్సాహాల మధ్య నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లెంకలపల్లి బ్రహ్మచారి, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, వంగూరి శ్రీనివాస్, బషీర్, శ్యాంసుందర్, వై. శ్రీనివాసులు, లింగస్వామి, శోభారాణి, సిహెచ్ మంజుల, మోక్షారాణి, సరిత, లక్ష్మి, హామీద, కల్పన, భాను సుల్తానా, రాజలక్ష్మి, పి ఈ టీ లు ప్రవీణ్ కుమార్, హాస్టల్ వార్డెన్ లు సిహెచ్ సింహాద్రి, లచ్చు నాయక్ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ , రోడ్డు ప్రమాదాల పై అవగాహన సధస్సు

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 10:*

హాలియా పట్టణంలో టైం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు హాలియా సీఐ జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్డు ప్రమాదల పైన అవగాహన సధస్సును శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు రోడ్డు ప్రమాదల పై ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన వచ్చే విధంగా నాటక, నృత్యయ ప్రదర్శన చేసి వివరించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి హాలియా సీఐ జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మరియు హెల్మెంట్ ధరించి వాహనం నడపాలి అని అతివేగం ప్రమాదకరం అని తెలియజేశారు. ఈ లాంటి ప్రజలకు అవసరం అయ్యే కార్యక్రమం ను ఏర్పాటు చేసినందుకు టైం



పాఠశాల యాజమాన్యన్ని విద్యార్థి, విద్యార్థులకు అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ కత్తి కోటి రెడ్డి, మంద నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజసేవ ప్రతి ఒక్కరి భాధ్యత

...అమీర్అలీ ఫౌండేషన్



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 10:** అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో వృద్ధులకు నిస్సహాయులకు ఒకపూట భోజనం దుప్పటి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాగర్జునసాగర్ మైనారిటీ నాయకులు మజహర్ మొయినోద్దిన్ మాట్లాడుతూ అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆనారోగ్య సమస్యలతో భాదపడే పేద మధ్య తరగతి కుటుంబాలకు చేయూతగా బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు అందించటం, చలికాలంలో షటర్స్ ముందు పడుకునే వృద్ధులకు భోజనం, దుప్పటి అందజేస్తూ పలురకాల సేవా కార్యక్రమాలను నిర్వ హించడం అభినందనీయం అన్నారు. అదే విధంగా అమీర్అలీ మాట్లాడుతూ నాతో పాటు సమాజసేవలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలని అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేసే ప్రతి సేవ కార్యక్రమం కి సహకరించిన వారికి ధన్య వాదాలు తెలిపారు. కార్య క్రమంలో డా. జాహేద్, అబ్రహర్, గడ్డం రమణయ్య, ఫక్రుద్దిన్ , యాసిన్ , షఫీ, జాని తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు..

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 10*



నాగార్జునసాగర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థాని క ఇండియన్ ప్రిన్సెస్ పాఠశాలలో అచ్చ తెలుగుదనం ఉట్టిపడేలా పాఠశాల ఆవరణ ముంగి ట సిరులు చిందే రంగు, రంగుల రంగవల్లులతో, భోగి మంటలు, గొబ్బిళ్లు, సంప్రదాయ దుస్తులతో పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మొదటగా పాఠశాల యాజమాన్యం చిన్నారులతో తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరింప చేసి సంక్రాంతి పాటలకు నృత్యాలుచేయించగా ,విద్యా ర్థుల హరిదాసు, గంగిరె ంద్దుల వేషధార ణ చూపరులను విశేషంగా ఆకట్టు కున్నాయి. పాఠశాల ప్రిన్సిపల్ జ్యాన్సెస్, డైరెక్టర్ హృదయ రాజులు విద్యార్థినీ, విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఉపాధ్యాయులు చాలా అద్భుతంగా పిల్లలకు సంక్రాంతి పండుగ విశిష్టతను కళ్లకు కట్టినట్టు చూపించారని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించి వారికి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపేంద్ర, వరలక్ష్మి, సుజాత, రాధ, అరుణ, రఘానీ , ఇందిర, అనూష, ఉష, రూతు, హసీనా, రాజారాణి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయి గాయత్రి విద్యాలయలో సంక్రాంతి సంబరాలు

**మునగాల జనవరి 10 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది, స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జులియానా క్యాషియర్ శ్వేత విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది, అనంతరం మాట్లాడుతూ తెలుగు పండగల ప్రాధాన్యత తెలుపుతూ ముగ్గుల పోటీ నిర్వహించడం అభి నందనీయం అన్నారు విద్యార్థులకు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయా లన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల చైర్ పర్సన్ ఉష రాణి ప్రిన్సిపల్ అర్వపల్లి .శంకర్, ఏవో ఆర్ ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదాల నివారణకు డివైడర్, భారీకేట్లు ఏర్పాటు చేయాలని వినతి

*హాలియా, ప్రభాత వార్త, జనవరి 10:*

హాలియా మున్సిపాలిటీ మిర్యాలగూడ రోడ్డులోని శ్రీ ఆంజనేయ రైస్ మిల్లు నుండి మీనాక్షి హోటల్ మధ్యలో డివైడర్, భారికేట్లు ఏర్పాటు చేయాలని ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ శుక్రవారం హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరైన డివైడర్, భారికేడ్లు , సైన్ బోర్డులు లేకపోవడం వల్ల గత మూడు నాలుగు సంవత్సరాల లో చాలా రోడ్డు ప్రమాదాలు జరిగి యువకులు ఎంతోమంది మృతి చెందారన్నారు. డివైడర్ , బరికేట్లు సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎస్ఐకి పదివేల రూపాయలు చెక్కును అందజేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఆర్ అండ్ బి, నేషనల్ హైవే వారితో మాట్లాడి సాధ్య సాధ్యులకు పరిశీలించి ప్రత్యామ్నాయ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఇలాంటి ప్రజా శ్రేయస్సు పై కార్యక్రమాలు నిర్వహిస్తున్న అనిల్ కుమార్ ను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోణాల శివయ్య , మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మరగొటి రమేష్ , కోటి, రావుల రాము యాదవ్, మోకరాల అనిల్, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు వల్లాల శివ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ, బాలింతలకు ఆహార పదార్థాలు అందజేయాలి

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 10:*

గర్భిణీలు, బాలింతలు, పిల్లలకి సంపూర్ణ ఆరోగ్యం కోసం లబ్ధి దారులందరికీ ప్రతిరోజు అంగన్వాడి సెంటర్లో ఆహార పదార్థాలు అందించాలని సిడిపిఓ ఉదయశ్రీ తెలిపారు. శుక్రవారం అనుముల ప్రాజెక్టు హాలియా మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని రైతు వేదికలో అంగన్ వాడి టీచర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు అక్షరాభ్యాసం తో పాటు ఆటపాటలతో పాటు వివిధ అంశాల పై అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంలో పారదర్శకత కోసం ఫేస్ రికగ్నైజేషన్ విధానాన్ని ప్రవేశపెట్టారని, ఏడు నెలలు నుంచి మూడేళ్లలోపు పిల్లలకు టేక్ హోమ్ రేషన్ (టి హెచ్ ఆర్) విధానంలో ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా ఆహార పదార్థాలని అందించాలని, ఈ విధంగా లబ్ధిదారులకు వారి ఫోటోతో పాటు ఈకెవైసి విధానంలో జత చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిదిదిశివీ సువర్ణ, ప్రాజెక్టు సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు

## విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకోవాలి

మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు

**అనంతగిరి జనవరి 10 ప్రభాత వార్త:** ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే ఉన్నత



లక్ష్యాలను ఎంపిక చేసుకొని, క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గొంద్రియల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్య క్రమంలో పాల్గొని మాట్లాడారు ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేసిన విధానం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే, ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెంచడం కోసమే స్వపరిపాలన దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు నందిపాటి సుధాకర్, ఉపాధ్యాయులు బాబు, నాంచారంగయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ ఆదర్శ పల్లెలే ప్రభుత్వం లక్ష్యం

### కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**అనంతగిరి జనవరి 10 ప్రభాత వార్త:** ప్రజా సంక్షేమంతో పాటు పల్లెలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వాయిల సింగారం, అమీనాబాద్, అనంతగిరి, బొజ్జగూడెం తండా గ్రామాల్లో సుమారు 4కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాలతో పాటు బీటి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం గ్రామాలను నిర్వీర్యం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిధులు కేటాయించకుండా వివక్ష చూపించడంతో చాలా గ్రామాలు అభివృద్ధికి నోచు కోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ



ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో హిమబిందు, ఎంపీడీవో షేక్ సుష్మ, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్, కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి, దేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, ఆయా గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు

### బారాకత్ గూడెం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బారులు తీరిన భక్తులు

### ఉత్తర ద్వారం గా భక్తులకు దర్శనమిచ్చిన స్వామి వారు



**మునగాల జనవరి10 ప్రభాతవార్త** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, మండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము లో ఉత్తర ద్వారా దర్శనానికి వేలాదిగా భక్తులు తరలి రావడంతో తెల్లవారుజామున 5 గంటల నుంచి క్యూలైన్ లలో భక్తులు బారులు తీరారు, అనంతరం భక్తులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగ శ్రీ వెంకటేశ్వరస్వామి ఉత్తర ద్వారం గా ప్రత్యేకంగా భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ కమిటీ వారు మండల చుట్టుపక్కల గ్రామాల నుండి తరలి వచ్చిన భక్తులకు అన్ని రకాల వసతులతో ప్రత్యేక సౌకర్యాలను కల్పించడంతో భక్తులు దేవాలయం లో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించుకున్నారు, ప్రసిద్ధిగాంచిన ఈ దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తుల హాజరు కావడం జరిగింది. భక్తుల రద్దీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాస్, దేవాలయ కార్య నిర్వహణ అధికారి సత్యనారాయణ ఆలయ అర్చకులు కందాల . శ్రీనివాస చార్యులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కలకోవ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

*మునగాల జనవరి 10 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోగరురమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోని రేవంత్ ప్రభుత్వం అలివి కాని హామీలను ఇచ్చి ప్రజల్ని మోసం చేస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వ 6 గ్యారెంటీ లు 500 హామీలపై నిలదీస్తూ ప్రజల్ని చైతన్యం చేయాలని తెలిపారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని అన్నారు .అనంతరం నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా బెల్లంకొండ వెంకన్న కార్యదర్శిగా మండవ వీరబాబు ఉపాధ్యక్షులుగా దొంతగాని లింగయ్య, తొండల లింగయ్య సహాయ కార్యదర్శిగా ముదిగొండ సైదయ్య,



అవరేసి సోమయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తాడువాయి పిఎసిఎస్ చైర్మన్ తొగరు సీతారాములు, మాజీ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సుంకర అజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్, ఎలక వెంకట్ రెడ్డి, ఉడుం కృష్ణ, నాగిరెడ్డి, ఇంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

*నడిగూడెం, జనవరి 10, ప్రభాతవార్త*

మండలంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నడిగూడెం, సిరిపురం, వేణుగోపాలపురం, రత్నవరం శ్రీ కోదండరామ స్వామి ఆలయాల్లో వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు వేకువ జామున ఆలయాలను సందర్శించి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఏ క్లాస్ కాన్ పేట మోక్షధామం ఆలయంలో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. జాగరణ చేశారు. వైష్ణవాలయాలు భక్తులతో కిటికీటిలాడాయి. అర్చకులు ముక్కోటి ఏకాదశి ప్రాధాన్యతను తెలియజేశారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.



## విద్యతో పాటు పండుగల విశిష్టత అలవర్చుకోవాలి

*అనంతగిరి జనవరి 10 ప్రభాత వార్త:*



మండల పరిధిలోని వెంకట్రామపురం ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులచే ముగ్గుల పోటీలు నిర్వహించరు. ఈకార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒరుగంటి రంగారావు మాట్లాడుతూ విద్యార్దులకు ఇటువంటి పోటీలు నిర్వహించడం ద్వారా పండుగల యొక్క విశిష్టత తెలుస్తుందన్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పొందడమే కాకుండా వారి సృజనాత్మకతను పెంపొదించవచ్చన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొని ప్రతి పని కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ముత్తవరపు శ్రీనివాసరావు, షేక్ రఫి, విజయ లక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ నాగేంద్ర, గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

## కోదాడ వార్త



## ధ్యాన సాధన పై అవగాహన

*నడిగూడెం, జనవరి 10, ప్రభాతవార్త*



మండలంలోని రత్నవరం రామాలయం లో ఆంజనేయులు ఆద్వర్యం లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ధ్యాన సాధన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ధ్యానరత్న పి.ఎస్. ఎస్ .ఎం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు కాటేపల్లి శైలజ గారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధ్యాన సాధన వల్ల తలనొప్పి నుండి క్యాన్సర్ వరకు నయం చేసుకోవచ్చని రూపాయి ఖర్చు లేకుండా మన సాధనే పెట్టుబడిగా సుఖ ఆసనంలో హాయిగా కూర్చుని వేలల్లో వేళ్ళు పెట్టుకుని రెండు కళ్ళు మూసుకొని మనం రోజు పీల్చుకునే సహజ సిద్ధమైన లోపలికి పీల్చే గాలిని బయటికి వదిలే గాలిని గమనించడమే ధ్యానం అన్నారు ఇలా ప్రతిరోజు సమయ అనుకూలాన్ని బట్టి ధ్యాన సాధన చేస్తే వచ్చే రోగాలు రాకుండా ఉన్న రోగాలను పోగొట్టుకోవచ్చు అన్నారు ఈ సాధన తో ఎంతోమంది అనారోగ్యాల నుండి బయటపడి ఆరోగ్యంగా జీవిస్తూ గొప్ప యోగులుగా మారారు అన్నారు అనంతరం దేవాలయ పూజారి ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వివిధ గ్రామాల పిరమిడ్ మాస్టర్లు ధ్యానులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం సీనియర్ పిరమిడ్ మాస్టర్ శైలజ గారిని ధ్యానులు ఘనంగా సన్మానించారు.

## అంబరానంటిన సంక్రాంతి వేడుకలు.

*నడిగూడెం, జనవరి 10, ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు ఆకట్టుకున్నాయి విద్యార్థులు చిన్ని కృష్ణుడు హరిదాసు, సోది అమ్మ గోదాదేవి అలంకరణలో ఆకట్టుకున్నారు. చిన్నారులకు సామూహికంగా భోగి పండ్లు పోశారు విద్యార్థులకు రంగవల్లికలు ముగ్గుల పోటీలు నిర్వహించారు అనంతరం భోగిమంటలతో విద్యార్థుల ఆటపాట ఆకట్టుకున్నాయి మన పండుగల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కోసం ముందస్తు సంక్రాంతి వేడుకలు మూడు రోజులుగా నిర్వహించే పండగ విశిష్టతలను విద్యార్థులకు తెలియపరిచేందుకు కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన కరస్పాండెంట్ బుస్సా మహేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, సైదులు, రాంబాబు ,లక్ష్మీ, రమ్య, మల్లికా, వైదేహి, రజియా, జ్యోతి ,నాగమణి, దీన ,త్రివేణి పాల్గొన్నారు.

## ఘనంగా అమీనాబాద్ ముక్కోటి ఏకాదశి వేడుకలు

**అనంతగిరి జనవరి 10 ప్రభాత వార్త:** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శిస్తే సమస్త పుణ్యపరంపరలు చేకూరతాయని భక్తుల విశ్వాసం. అందుకే, తెల్లవారుజామునే స్వామివారి దర్శనార్థం ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి విశిష్టతను, ఉత్తరద్వార దర్శనం ద్వారా లభించే పుణ్యఫలాన్ని పండితుడు వివరించారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

*బీబీనగర్ జనవరి 10 ప్రభాతవార్త*

మండల వ్యాప్తంగా ఉన్న వైష్ణవ ఆలయాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని మహాదేవపురం గ్రామంలో గల రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయం తో పాటు రహీంఖాన్ గూడెం అన్నవరం వెంకటేశ్వర స్వామి ఆలయం, వెంకిర్యాల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం, కొండమడుగులోని శ్రీ సీతారామలింగేశ్వర స్వామి ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం భక్తులకు ఉత్తర ద్వారా దర్శనాన్ని ఆయా ఆలయ కమిటీలు కల్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యాం గౌడ్, మాజీ రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధి గారి బసవయ్య, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్ల గారి



శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్ష్మి, సింగిల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, కసిరెడ్డి ఇందిరా నారాయణరెడ్డి, చెరుకు అచ్చయ్య గౌడ్, గాదె నరేందర్ రెడ్డి దంపతులు, మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్ నాయకులు పంజాల పెంటయ్య గౌడ్ దంపతులు, దండెం ప్రభాకర్, దేశముత్యాలు, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, కొలను దేవేందర్ రెడ్డి, జక్కి నగేష్, తుమ్మల నర్సిరెడ్డి, బాలరాజ్ గౌడ్ సత్యనారాయణ గౌడ్, రంగ గోపాల్ గౌడ్, గాండ్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించాలి

*రామన్నపేట జనవరి10 ప్రభాతవార్త*



యువత రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించాలని బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలో ని కొమ్మాయిగూడెం ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మూడవ సీజన్లో ఆయన ప్రారంభించి మాట్లాడారు యువతకు మార్గ నిర్దేశం చేస్తూ ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించే వారికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, అలాగే క్రీడలు యువతకు మానసిక ఉల్లాసానికి దేహదారుఢ్యానికి దోహదపడతాయని తెలిపారు. మాజీ ఎంపీటీసీ బాలగోని నరసింహ గౌడ్ క్రీడాకారులు ఉన్నారు

# స్వర్ణగిరి ఆలయాన్ని అద్భుతంగా ముస్తాబు చేశారు

*భువనగిరి రూరల్ జనవరి 10 ప్రభాతవార్త:*

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక దర్శనం అనంతరం శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఆలయాన్ని అద్భుతంగా ముస్తాబు చేశారని, ఈరోజు స్వామివారిని దర్శనం చేసుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. స్వామివారి చల్లని దీవెనలు జిల్లా ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పట్టణ కేంద్రంలోని రావి భద్రారెడ్డి గార్డెన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు



కుంభం అనిల్ కుమార్ రెడ్డి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి కి సంబంధించి 91 లక్షల పది వేలు, సీఎం ఆర్ఎఫ్ కు సంబంధించి 34 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేశ్ చిస్తీ, మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, పోత్నక్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య పై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారం


*గుండాల,జనవరి 10 ప్రభాతవార్త :*



ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మా పై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమలావెంకటేశ్వర్లు ఖండించారు. శుక్రవారం ఆమె గుండాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడా రు.ఎమ్మెల్యే కాకముందు నుంచే సామాజిక కార్యక్రమాలతో పాటు సమాజ సేవ చేస్తే ఆయన చేసిన సేవల్ని అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అసత్య, నిరాధార మైన ఆరోపణలు చేయటం బావ్యం కాదన్నారు. కొలనుపాకలోని ఒక వెంచర్ లో 154.ప్లాట్లు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారంటూ, ఏవైతే ఆరోపణలు చేసారో అందులో నిజం లేదన్నారు. సదరు వెంచర్ కు ఎమ్మెల్యే కు ఎటువంటి సంబంధం లేదని,మొన్న మీడియా సమావేశంలోనే వెంచర్ యజమానులు వెల్లడించారన్నా రు. రాజకీయంగా ఎమ్మెల్యే బలపడుతున్నారని, దీన్ని రాజకీయంగా జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నా రు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ద్యా ప కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నగాని నారాయణ,నాయకులు ఇమ్మడి దశరథ, కొర్నెనరేష్, డాక్టర్ పాడిచెట్టి వెంకన్న, మైస రమేష్, మేకల నాగమల్లు, బింగి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

*రామన్నపేట, జనవరి 10 ప్రభాతవార్త*



మండలంలోని కక్కిరేణి ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ముగ్గుల పోటీలో పాల్గొని వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు మాట్లాడుతూ తెలుగు పండుగల విశిష్టతను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్ బాబు భద్రయ్య శేఖర్ రెడ్డి శ్రీనివాసరావు జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి)మార్గదర్శకాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి

## -రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త :*

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు, 2025 ను రద్దు చేయాలని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పోచంపల్లి పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు



చింతల శివ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతూ....దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరస్తు కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని అలాగే కొత్త ముసాయిదా నిబంధనలు మొదటిసారిగా పరిశ్రమ నిపుణులు మరియు ప్రభుత్వ రంగ అనుభవజ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతిస్తున్నాయని, ఇది విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగినట్లు సూచిస్తుంది. విద్యా రంగంలో కార్పొరేట్ సంస్కృతిని పరిచయం చేస్తుంది. ఇది కోర్ డిసిప్లిన్‌లో స్పెషలైజేషన్‌ను తొలగించడం ద్వారా అధ్యాపకుల నాణ్యతను భారీగా తగ్గించడం మరియు రిక్రూట్‌మెంట్ స్వభావంలో ఆత్మాశ్రయమైన ఎంపిక కమిటీకి 100 వెయిటేజీని ఇస్తుంది మరియు అకడమిక్ అర్హత, పరిశోధన ప్రచురణలు మరియు బోధనా అనుభవానికి ఎటువంటి క్రెడిట్ ఇవ్వదు ఇది అత్యాధునిక పరిశోధన నుండి ఇప్పటికే ఉన్న జ్ఞానాన్ని పునరుద్ధాటించడం వైపు దృష్టిని మార్చడాన్ని కూడా చూపుతుంది అసోసియేట్ ప్రొఫెసర్ మరియు వైస్ ఛాన్సలర్ నియామకాల పట్ల పారదర్శక లేకుండా కేవలం యూజీసీ కనుసనల్లో సాగే కమిషన్లు సెర్చ్ కమిటీలు ఏమాత్రం పారదర్శకతను ప్రదర్శించలేని విధంగా ఉన్నాయని, అట్లాంటి ఈ యుజిసి నిబంధనల ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో నూతన విద్య విధానం తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అన్యాయం చేయడమే కాకుండా, కొత్త యూనివర్సిటీలలో మరో కుట్రకు తెరలేపిన కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని, అదేవిధంగా విద్యా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వంపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం,జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్,వేముల నాగరాజు,ఈర్ల రాహుల్,మాజీ జిల్లా నాయకులు మధు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్,భవాని శంకర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాంగ్రెస్ ధ్యేయం

*భువనగిరి రూరల్ జనవరి 10 ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలోని భువనగిరి బస్టాండు నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు 6 నూతన సెటిల్ బస్సు సర్వీసులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడు తూ..గత నెలలో భువనగిరి బస్టాండ్ ను సందర్శించి ప్రయాణీకులతో, విద్యా ర్థులతో మాట్లాడగా గంటల తరబడి బస్సులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని గమనించి మినిస్టర్ పొన్నం ప్రభాకర్, ఆర్టిసి అధికారులతో మాట్లాడి, 6 నూతన సెటిల్ బస్సు సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం... గుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్, ఉప్పల్ డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ, మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్,కుక్కదుగ సోమయ్య, పాల్గొన్నారు.

# గాంధీజీ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**చండూరు, 10జనవరి,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలోగల గాంధీజీ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం అంగరంగవైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగులతో, ఆటపాటలతో ,విద్యార్థుల హరిదాసు వేషధారణలతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు.అనంతరం కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటిరోజు రంగులతో ఇంటిముందు సంక్రాంతి ముగ్గులు వేసి, భోగి మంటలు వేసి ఆ మంటల్లో పిడకలు వేసి ఆ పిడకల భస్మాన్ని నుదటన పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చేదు జ్ఞాపకాలను,పాత వస్తువులను భోగి మంటల్లో వేయాలని అన్నారు.అదేవిదంగా రేగుపండ్లను నీటిలో వేసి ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు.నూతన సంవత్సరంలో సంక్రాంతికి స్వాగతం పలకాలని,



పిండివంటలు,నూతనవస్త్రాలతో పండుగ ఆనందంగా జరుపుకోవాలని ,అందరికీ శుభం జరగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు ఆటపాటల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి,పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకు ఊరికి వెళుతున్నారా...

...జాగ్రత్తలు తప్పనిసరి

...ఎస్ఐ యాదయ్య

**చింతపల్లి,10జనవరి,ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగకు ఊరికి వెళుతున్నారా...తస్మాత్ జాగ్రత్త అని,కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని చింతపల్లి ఎస్ఐ బినమోని యాదయ్య అన్నారు.శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి పండుగ సెలవులను పురస్క రించుకొని సొంత ప్రాంతాలకు,బంధువుల ఇండ్లకు,విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల,కాలనీల,అపార్టుమెంట్‌వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టా మని తెలిపారు.ప్రజలు పోలీస్‌శాఖవారి సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు.ఊరికి వెళ్లాల్సివస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు బ్యాంకు లాకర్లలో భద్రపరుచు కోవాలని, లేదంటే మీ ఇంటి రహస్య ప్రదేశాల్లో దాచుకోవాలని అన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని,తమతోపాటే తీసుకెళ్లాలని ,సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం ఉండే తాళం ఏర్పాటు చేసుకోవాలనేఅ్నారు. సెక్యూరిటీ అలారం మోషన్ సెన్సర్‌ను ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు. స్వీయరక్షణ కోసం ఇంట్లో సీసీ కెమెరాలను అమర్చుకోవడం మంచిదని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

## ఫలించిన టిపియుఎస్ కృషి ఫలితం

...ఎఫ్ఎసిగా ముసిని కృష్ణమ్మ నియామకం

**చింతపల్లి,10జనవరి,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం వెంకటేశ్వర నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముసిని కృష్ణమ్మను ఎఫ్ఎసిగా నియమిస్తూ డిఈవో శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న హెడ్మాస్టర్ అడపాల వాణి గత సంవత్సరం ఫిబ్రవరి నుండి ఎస్‌సిఈ ఆర్‌టిలో ఆన్ డ్యూటీలో వెళ్లగా అప్పటినుండి కేవలం పాఠశాల బాధ్యతలు మాత్రమే నిర్వహించిన కృష్ణమ్మ ఇకపై పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఎఫ్ఎసి కోసం గత సంవత్సరం ఎప్రిల్‌లోనే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఎస్ఎస్‌సి ఈఆర్‌టి డైరెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం చింతపల్లి మండలశాఖ అధ్యక్షులు సొనగంటి వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్‌కుమార్ తెలిపారు. టిపియుఎస్ కృషి ఫలించిందని హర్షం వ్యక్తం చేస్తూ నూతన హెడ్‌మాస్టర్‌గా నియమితులైన కృష్ణమ్మను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మరియానికేతన్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**చండూరు,10జనవరి,ప్రభాతవార్త:**



జ మరియానికేతన్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంటత్ రెవరెండ్ సిస్టర్ బాలశౌరి ముత్తు , సిస్టర్ కల్పన,సిస్టర్ జస్సింత,సిస్టర్ హసీనా,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి

**చింతపల్లి,10జనవరి,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం వింజమూరు గ్రామం మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డిని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు.దొంతం సంజీవరెడ్డి తల్లి దొంతం బుచ్చమ్మ కొద్దిరోజుల క్రితం స్వర్గస్తులైనారు.ఈ విషయం తెలుసుకున్న సుఖేందర్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి బుచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,నర్సి రెడ్డి,ఈరటి మల్లేశు, శ్రీనివాస్, మోహన్,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండ మల్లె పల్లి ప్రభాత వార్త జనవరి 10** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలలో దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ పాల్గొన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్, పిఏసిఎస్ చైర్మన్ డా" దూదిపాల వేణుధర్ రెడ్డి, కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, హరికృష్ణ, మంగ్యా నాయక్, యం.ఎ. ఖైసర్ ఖాన్, కోట్ల జగదీష్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

## డాన్‌బోస్కో కళాశాలలో సంక్రాంతి

**చండూరు,10జనవరి,ప్రభాతవార్త:**



స్థానిక డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి, కరస్పాండెంట్ రాజేష్‌లు తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలలో విద్యార్థినీలకు రంగవల్లిల పోటీలను ర్వహించారు. ఈకార్యక్రమంలోఅధ్యాపకులు, విద్యార్థులు, యాజమాన్యం పాల్గొన్నారు.

## సన్‌షైన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**చండూరు,10జనవరి,ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక సన్‌షైన్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థినిలు పాఠశాల ఆవరణలో రంగురంగుల రంగవల్లులతో చూడ ముచ్చటగా తీర్చిదిద్ది సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అదే విదంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రైతులకు రైతులకు పెద్ద పండుగని,ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి వచ్చే సమయం కాబట్టి వారికి సంతోషాన్నిస్తుందన్నారు.హరిదాసులు,గంగిరెద్దులు,గొబ్బెమ్మలతో సంక్రాంతి కళకళలాడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో రవికాంత్, వినయ్, నాగమణి, లతీఫ్‌పాషా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉజ్జిని దౌపతమ్మ మృతి బాధాకరం

...మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చింతపల్లి,10జనవరి,ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం గడియగౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని దౌపతమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం గడియగౌరారం గ్రామంలో దౌపతమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉజ్జిని సాగర్‌రావు, ఉజ్జిని రఘురాంరావు,రమావత్ తులిసిరామ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వామి వారి కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త

మండలంలోని మాండ్ర కక్కిరేణి శివారులోని నార్లగుట్ట పై వెలసిన శ్రీశ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామి వారి దివ్యకళ్యాణోత్సవంను ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరిసింహాచార్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవ కార్యక్రమంలో భాగంగా యాజ్ఞీకులు సిద్ధాంతి బేతోజు సత్యనారాయణ శాస్త్రి, నాగార్జున సత్యనారాయణ శర్మ కళ్యాణ తంతులను నిర్వహించారు. గణపతి పూజ, పణ్యాహవాచనం, స్వామి అమ్మవార్లకు పంచామృతాభిషేకములు, నూతన పట్టు వస్త్రాలంకరణ, కళ్యాణ ఘట్టాలను కన్నులపండువగా నిర్వహించారు. నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం కళ్యాణోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాలలో గడ్డిఅన్నారం మార్కెట్ వైస్ చైర్మన్ చౌదరిమెట్టు భాస్కర్ చారి నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. మాండ్ర మాజి సర్పంచ్ దొండ సౌమ్యరమేశ్, గురిజ రాములు, పున్న పాండు, కొండ్రెడ్డి సత్తిరెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, జెరిపోతుల భరత్, తేరటిపల్లి ఉపేందర్, మల్లెబోయిన రమేష్, మత్స్యగిరి , ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సట్టు సత్తయ్య, సహాయ అర్చకులు మూసోజు నవీన్ శర్మ, కొత్తపేట నర్సింహ్మాచార్యులు, నార్కట్‌పల్లి, ఉత్తటూరు, మాండ్ర, కక్కిరేణి,పిల్లిగూడెం, తిరుమలగిరి, నెమ్మాని గ్రామాల భక్తులు పాల్గొన్నారు.



# కక్ష్య సాధింపు చర్యలో భాగంగానే కేటీఆర్‌పై అక్రమ ఈ ఫార్ములా కేసు

నార్కట్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మార్పు అంటూనే ఏమార్పుకు పాల్పడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో గట్టెక్కడం కోసంమే ఇష్టమొచ్చిన హామీలు ఇచ్చారని , మాటలతో మోస పోయిన ప్రజలు ఆ విషయాన్ని గమనిస్తున్నారని, రేవంత్ పాలనలో రైతన్నలు హరిగోసపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పాలనపై అవాక్కులు చవాక్కులు పేల్చిన రేవంత్ ఇప్పుడు రోజుకో మాటమారుస్తూ ప్రజలను పూర్తిగా అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగడుతున్నందుకే కక్ష్య సాధింపుచర్యగా కేటీఆర్‌పై ఈ ఫార్ములా కేసును సంధిస్తున్నారని మండిపడ్డారు. సరైన అవగాహన, కమిట్‌మెంట్ లేకుండా మంత్రులు మాట్లాడు తున్నారని అన్నారు. పసలేని కేసులు పద ఇనిమిషాలు కూడా నిలవబోవని ఆయన అన్నారు. రైతుల పట్ల నిజమైన ప్రేమే ఉంటే 3 పంటలకు పెట్టుబడి సాయం అందించాలని రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాజిప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి దేవతలకు ప్రతీక గోమాత

నార్కట్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త

ముక్కోటి దేవతలకు నెలవైన గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు గోమాతతో మహాపాదయాత్ర చేపడుతున్న అయ్యప్ప దీక్షా పరాయణుడు అఖిల భారత గోల్డ్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలకృష్ణ గురుస్వామి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన చేపట్టిన మహాపాదయాత్ర నార్కట్‌పల్లికి చేరుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ సేదతీరిన యాత్రికులు తమ యాత్రను ఆలయ వ్యవస్థాపకులు పెందోట సోమయ్య ఆధ్వర్యంలో పున: ప్రారంభించారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు మహాపాదయాత్ర బృందానికి స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ



పాదయాత్ర కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 14 రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడుల మీదుగా కన్యాకుమారి చేరుకోకున్నామని అక్కడే భారీ ఎత్తున ముగింపు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గోమాతను జాతీయ ప్రాణిగా గుర్తించేంతవరకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని అన్నారు.

# దాతల సహకారం అభినందనీయం

**కోదాడ జనవరి 10, ప్రభాతవార్త :**



దాతలు సహకారంతో మౌలిక సదుపాయాల్లో భాగంగా వైకుంఠ ధామంలో కోల్డ్ ఛాంబర్ ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం బాలాజీ నగర్ లోని వైకుంఠధామం లో మార్తి. లక్ష్మీ నరసయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మార్తి శివకృష్ణ ప్రసాద్ దాతృత్వంతో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కోల్డ్ ఛాంబర్ గదులను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందార్ రావు తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. వైకుంఠ దామం నిర్మాణంలో ప్రభుత్వ సహకారంతోపాటు అదనంగా అయిన భారాన్ని పుట్టగుంట రమేష్ బాబు జ్ఞాపకార్థం వారి కుమారులు పుట్టగుంట రవి కిరణ్, సురేష్ కుమార్ లు సుమారు 62 లక్షల రూపాయలు ఖర్చు చేసి నిరుపేదలకు అంతిమ సంస్కారాలు చేసే అవకాశాన్ని కల్పించడం మానవత్వం అన్నారు. ప్రతి వ్యక్తికి చివరి మజిలీ స్మశాన వాటిక అని బాలాజీ నగర్ స్మశాన వాటికలో ఇబ్బందులు కలగకుండా పుట్టగుంట. రమేష్ బాబు జ్ఞాపకార్థం వారి కుమారులు బాధ్యతలు తీసుకొని నిర్వహణ చేయడం అభినందనీయం అన్నారు. రాష్ట్రంలోనే బాలాజీ నగర్ స్మశాన వాటిక ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. అద్దె ఇళ్ళలో ఉండేవారు ఇబ్బందులు పడకుండా ఇటువంటి ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు,ప్రముఖ వైద్యులు డాక్టర్ , రామారావు, కౌన్సిలర్ స్వామి నాయక్, రమణ నాయక్, తొండపు సతీష్, వంటి పులి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమతత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు

**కోదాడ, జనవరి 10, ప్రభాతవార్త:**



లోకబాంధవుడిగా కీర్తిగాంచి విశ్వ మానవాళికి ప్రేమతత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు ఏసుప్రభు అని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో నూతన చర్చిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణ, ప్రేమ, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలన్నారు. మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారు. ప్రపంచానికి త్యాగం, శాంతి, ప్రేమ సందేశాలను ఆచరణాత్మకంగా అందించిన ఆ ప్రభువు పలుకులు ఆచరణీయం. ఈర్ష్యాద్వేషాలు, కుట్రలు, కుతంత్రాలు, ద్రోహచింతన విడనాడాలన్న క్రీస్తు వాక్యము శ్రేయోదాయకం అని ఆయన తెలిపారు. ప్రజలందరికీ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ఉండాలని, అంతులేని ఆనందాన్ని, సంపదను ప్రసాదించాలని ఏసుక్రీస్తును ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు, పాస్టర్ లాజర్ పాల్, కూచిపూడి తండా మాజీ సర్పంచ్ బాబు రావు, మండల నాయకులు వెంకట నారాయణ , గ్రామ నాయకులు సాయి , మట్టయ్య,కొటయ్య,దేవయ్య , పాస్టర్ వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.




# చౌవుగోని శ్రీనివాస్ జన్మదిన వేడుకలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 10



నకిరేకల్ మున్సిపాలిటీ చెర్మన్ చెవుగోని రజిత భర్త చెవుగోని శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి న ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో నరేందర్ లింగాల ఎంకన్న రాచకొండ వెంకన్న సైదులు గౌడ్ బానోతు వెంకన్న ఒగ్గిడి శ్రీనివాస్ లక్ష్మీనారాయణ గౌడ్, వీరు డాక్టర్ నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ముక్కోటి ఏకాదశి అందరికీ మంచి జరగాలి

నార్కట్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త



అత్యంత పవిత్రమైన ముక్కోటి ఏకాదశి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికీ మంచి ఫలితాలను అందించాలని, అందరికీ ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలను అందించాలని ప్రార్థించారు మాజి శాన సభ్యులు చిరుమర్తి లింగయ్య. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామి వారి ఉత్తరద్వార దర్శన కార్యక్రమానికి హాజరయి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీస్సులు అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దోపసాటి విష్ణుమూర్తి, వెంకట్,చిరుమర్తి యాదయ్య, దుబ్బాక శ్రీధర్, కరుణాకర్ రెడ్డి, యాదగిరి తదితరు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వల్లాల ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**శాలిగౌరారం ప్రభాతవార్త జనవరి 10** శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా రేపటి నుంచి సెలవులు ఉండడంతో ఈరోజు ఆదర్శ పాఠశాలలో ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించారు, ఈ పోటీలల్లో గెలుపొందిన విద్యార్థులకు కుక్కడపు శ్రీనివాసు బహుమతులను స్పాన్సర్ చేసి, అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ గారు మరియు ఉపాద్యాయులు చిత్తలూరి సత్యనారాయణ, సంధ్యారాణి, కతేపల్లి శ్రీను, దామెర్ల కృష్ణయ్య, సంపత్ కుమార్, అనురాధ, సంగీత, సంధ్య ,సృజన, శ్వేత, స్వప్న, శ్రీరాములు, ఆంజనేయులు, రవి, యూనుస్, మల్లేష్, వేణు, సహన, సరస్వతి, రాధ, సువర్ణ, పావని తదితరులు పాల్గొన్నారు



# నిరుపేద కుటుంబాలకు వరం కల్యాణలక్ష్మీ

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**కట్టంగూర్, జనవరి 10, ప్రభాతవార్త** నిరుపేద కుటుంబాలకు వరం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం అని శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని పి.ఆర్ ఫంక్షన్ హాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలు పేద ప్రజలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తాయన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ ఎమ్మెల్యే వీరేశం సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 112 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, కట్టంగూర్ ఎస్సై ఎం.రవీందర్, డిప్యూటీ తాసిల్దార్ సుకన్య, ఎమ్మార్వై సిరిగిరి కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది



సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మాజీ సర్పంచులు గడుసు శంకర్ రెడ్డి, పుట్ట నరసింహారెడ్డి, గద్దపాటి దానయ్య, అయితగోని నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది యాదగిరి, వల్లపు శ్రీనివాసరెడ్డి, ఎడ్ల పెద్ద రాములు, మాద లింగస్వామి, గడుసు సుధీర్ రెడ్డి, కొమ్మనబోయిన సైదులు, మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, ఐతగోని సైదులుగౌడ్, పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.




# వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

## బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**కొండ మల్లె పల్లి ప్రభాత వార్త జనవరి10** ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం కొండమల్లెపల్లి మండలం పిల్య తండాలో కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్,యువజన విభాగం అధ్యక్షులు రమావత్ తులిసిరామ్, పిల్లి పరమేష్ యాదవ్, నేనావత్ శంకర్ నాయక్, రావుల వెంకటేశ్వర్లు, రమావత్ దివ్య నాయక్,బషీర్,సురేష్, కృష్ణ,రమేష్ నాయక్,తదితరులు ఉన్నారు

# ఉత్తర ద్వార దర్శనంతో తన్మయత్వం

## ఘనంగా ఏకాదశి మహా యజ్ఞం



**కట్టంగూర్, జనవరి 10, ప్రభాతవార్త** వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏకైక శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంగా వాసికెక్కిన మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నారాయణ స్వామివారి ఆలయంలో శుక్రవారం వైభవ పేతంగా జరిగాయి. ముక్కోటిని పురస్క రించుకొని ఆలయాన్ని పచ్చని తోరణాలు పూలతో అందంగా ముస్తాబు చేశారు. తెల్లవారుజామున శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఉత్సవ విగ్రహాలతో పాటు గోదా రంగనాయక స్వామి, సీతారామచంద్రమూర్తుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు అనంతరం నగర సంకీర్తన నిర్వహించారు. భక్తుల నారాయణ స్మరణ మధ్య ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు చేశారు. అనంతరం ఆలయ ఉత్తర ద్వారం వద్దకు చేరుకొని ఆలయ పూజారి రాముడుగు శ్రీనివాసశర్మ, ఆయన కుమారుడు పంచాంగ కర్త అశ్విన్ కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో ఉత్తర ద్వారానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తుల గోవిందా నామస్మరణలతో ఆలయంలోకి చేరుకొని మూలవిరాట్ను దర్శించు కున్నారు. ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో భక్తులు అభిషేకాలు చేశారు. ఈ పూజల అనంతరం ఆలయంలో చేపట్టిన ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమాన్ని జరిపించారు. ముక్కోటి పర్వదినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారినిదర్శించుకోవడంతోపాటు మహాయజ్ఞంలో పాల్గొన్నారు. ఈపూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ రెడ్డి పల్లి మనోహర్, బండారు అరుణ్ గుప్తా, బండారు యాదయ్య నాగమ్మ, చేగోని సైదులు లక్ష్మీ కొంపల్లి లక్ష్మయ్య మంగమ్మ దంపతులతోపాటు సీనియర్ జర్నలిస్టుల సీనియర్ జర్నలిస్టు ఇల్లెందుల గోపీనాథ్, రెడ్డిపల్లి సైదులు, కాపుగంటి గోపి, ఒరుగంటి రమేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలంటూ బిజెపి వినతి

కట్టంగూర్, జనవరి 10, ప్రభాతవార్త

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దగా చేసిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఈమేరకు సమస్యలతో కూడా పత్రాన్ని మండల డిప్యూటీ తహశీల్దార్ జె. సుకన్య, ఎమ్మార్వై సిరిగిరి కుమార్ రెడ్డిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండలం



బిజెపి అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు మండల వెంకన్న, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాదూరి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ , పాలోజు జలేంద్రా చారి, గంజి ఆంజనేయులు, బొమ్మగాని నాగరాజ్,అంతటి రాజు, పులకరం గోపీకృష్ణ, గుండెబోయిన నరేష్, లట్టిపేలి పాల్గొన్నారు.

# సృజనాత్మక అంశాలను నేర్చుకోవాలి

## ఎంఈఓ అంబటి అంజయ్య



**కట్టంగూర్, జనవరి 10, ప్రభాతవార్త** విద్యార్థులు సృజనాత్మకాంశాలను తప్పక నేర్చుకోవాలని, తద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందగలుగుతారని సాంకేతిక విద్యవలన భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని మండల విద్యాధికారి అంబటి పేర్కొన్నారు. ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో గత రెండు రోజులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్లో విద్యార్థులకు సృజనాత్మ కాంశాలపై శిక్షణ ఇచ్చారు ఆసంస్థ జిల్లా కోఆర్డినేటర్ యస్. సంధ్య రిసోర్స్ పర్సన్లు 7,8,9 తరగతి విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ పై శిక్షణ ఇచ్చారు. పనికిరాని వస్తువులతో ఇంటిలో పనికొచ్చే గృహ పకరణాలను తయారీ విధానాన్ని నేర్పించారు శుక్రవారం సాయంత్రం విద్యా ర్థులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శించి ఉత్తమంగా తయారు చేసిన విద్యార్థు లను బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు చిన్న చంద్రయ్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు

నడిగూడెం, జనవరి 10, ప్రభాతవార్త

నడిగూడెం మండలం సిరిపురం ప్రాథమిక పాఠశాల2 హరిజనవాడ నందు శుక్రవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.సంక్రాంతి పండుగ ముందస్తు సంబరాలలో భాగంగా విద్యార్థులు సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా రంగురంగుల ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు. ప్రధానోపాధ్యాయులు బుర్రి శ్రీనివాసరావు ముగ్గుల పోటీలను ప్రారంభించగా, ఉపాధ్యాయులు కె.సుజాత, వి.జ్యోతి, వై.వెంకన్న పర్యవేక్షించారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్య

పెద్దవూర జనవరి 10 ప్రభాతవార్త



విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్యను అందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం పొట్టి వాని తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సంక్రాంతి పండుగ సందర్భంగా రేపటి నుండి పండుగ సెలవులు కావడంతో ఈ రోజు నుంచి సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో పండగ విశిష్టతను తెలిపామన్నారు రంగవల్లులు.వేసి, సాంప్రదాయ దుస్తులను ధరించి గొబ్బెమ్మలు పెట్టి చక్కర పొంగలి తయారు చేసి కోలాటం వేసి మన పండుగ సాంప్రదాయం ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యా, పాఠశాల కమిటీ చైర్మన్ రమావత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# వి ఎస్ ఆర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 10:**



హాలియా పట్టణంలోని వి ఎస్ ఆర్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో ముగ్గుల పోటీలు, కైట్స్ కాంపిటీషన్స్ మరియు భోగిమంటలని ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. హరిదాసు వేషధారణలో విద్యార్థులు పాల్గొని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య, గాయత్రి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఆధ్యాత్మిక జ్ఞానంతోనే శాంతిస్థాపన

## బి.కె బ్రిజ్ మోహన్ బాయిజీ

*బీబీనగర్ జనవరి 10, ప్రభాతవార్త:*

సమాజంలో ఉన్న సమస్యలు రుగ్మతలను రూపుమాపి సుఖశాంతులు నెలకొల్పడానికి ఆధ్యాత్మిక జ్ఞానమే ఏకైక ఆధారమని బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ్ విశ్వవిద్యాలయం సెక్రెటరీ జనరల్ రాజయోగి బి.కె బ్రిజ్ మోహన్ భాయిజి అన్నారు. మండలంలోని మహదేవపూర్ గ్రామంలో గల బ్రహ్మకుమారిస్ సైలెంట్ రిట్రీట్ సెంటర్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా స్పిరిచువల్ సర్వీస్ ట్రైనింగ్ కాంప్లెక్స్ ప్రభులీల భవన్ ను బ్రిజ్ మోహన్ బాయ్ జి తోపాటు బి.కె సంతోష్ దీదీజి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రిజ్ మోహన్ భాయ్ జి మాట్లాడుతూ భగవద్గీతలో బోధించిన ఆధ్యాత్మికత, రాజయోగ మార్గాలు ప్రతి వ్యక్తిలో ప్రశాంతతతో కూడిన సంతోషాన్ని పెంపొందించగలరని తెలిపారు. బ్రహ్మకుమారి సంస్థ ప్రపంచవ్యాప్తంగా అనేక కేంద్రాలు నెలకొల్పుతున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా రోజురోజుకీ ఆధ్యాత్మిక సేవలు ఆవశ్యకత మరింత పెరుగుతుందని చెప్పారు. బి కె సంతోష్ దీదీజి



మాట్లాడుతూ ప్రభులీల భవన్ స్పిరిచువల్ ట్రైనింగ్ కాంప్లెక్స్ నిత్య నూతనమైన ఆధ్యాత్మిక జ్ఞానం, జీవన నైపుణ్యాలను పంచి సమాజంలోని అన్ని వర్గాలకు ఆనందం, ఆరోగ్యాలను పంచగలరని అన్నారు. సైలెన్స్ రీట్రీట్ సెంటర్ ప్రాంగణంలో ఉన్న ప్రశాంతత, నిశ్శబ్దం పచ్చదనపు



వాతావరణం నగరవాసులకు కూడా జీవితపు అలజడి నుంచి విశ్రాంతి కల్పించి, వ్యక్తిగత ప్రగతికి దూవతపడుతుందని ఆమె వివరించారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో వివిధ సంస్థలకు ఈ ఆశ్రమం ద్వారా ప్రస్తుతం అందిస్తున్న ఆధ్యాత్మిక, నైతిక శిక్షణ, రాజయోగ ధ్యాన సాధన తదితర సేవలను ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మరింతగా విస్తృతం చేయబోతున్నారని, ఈ సైలెంట్ రీట్రీట్ సెంటర్ సేవలను అన్ని వర్గాల కు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి.కె రాజ్ కుమారి, బి.కె సునీత టీచర్లు పెద్ద సంఖ్యలో బ్రహ్మకుమారి సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

## ఉత్తర ద్వారా దర్శనం కల్పించిన ఆలయాలు

## విష్ణు సహస్ర పారాయణాలుభక్తజన సందోహంతో

## కిటకిటలాడిన ఆలయాలు

*నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త*

ధనుర్మాసం లో అత్యంత పవిత్ర రోజైన ముక్కోటి, వైకుంఠ ఏకాదశి ఉత్సవాల ను నేరేడుచర్ల పట్టణము మండలంలో ని ఆలయాల్లో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, పెంచికల్ దిన్న,దిర్శించర్ల రామాలయాలలో ఆలయ పూజారులు ఉపేంద్ర శర్మ, వెంకటరమణ, ఇరువంటి శ్రీనివాస శాస్త్రి, హరి సురేష్ కుమార్ శర్మ అన్నం బొట్ల ఫణి కుమార్ శర్మ ల ఆధ్వర్యంలో తిరుప్పావై సేవా కాలం, అష్టోత్తరం, పుష్పాలంకరణ పూజలు నిర్వహించారు, మహిళలు శ్రీ విష్ణు



సహస్రనామ పారాయణం చేశారు, ఆలయాల్లో భక్తులకుఉత్తర ద్వారా దర్శనం కల్పించారు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, వేకువజాము నుండి మధ్యాహ్నం వరకు ఆయా ఆలయాలకు నిరంతరం భక్తులు రావడంతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి, ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాలను పూలమాలలతో మామిడి తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించి ముస్తాబు చేశారు, ఆయా ఆలయాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొని దేవతామూర్తులను దర్శించుకున్నారు, ఆయాఆలయ కమిటీలు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించి తీర్థ ప్రసాదలను అందజేశారు

# మరో 15 రోజుల్లో ముగుస్తున్న పదవీకాలం

*భువనగిరి,జనవరి 10 ప్రభాతవార్త*

మరో 15 రోజుల్లో మున్సిపాలిటీల పారకవర్గ సభ్యుల పదవీకాలం ముగియనుంది గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో స్థానిక సంస్థల సభ్యుల పదవీకాలం ము గియడంతో ఈనెల 26 తో మున్సిపాలిటీల చైర్మన్ల,వైస్ చైర్మన్ ల పదవులతోపాటు పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగియనుంది ఈనెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకలతో పాలకవర్గాల పదవి కాలం ముగియనుంది. ఇప్పటికే జిల్లా పరిషత్,మండల పరిషత్ తో పాటు గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు ముగియడంతో అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 19 మున్సిపాలిటీలు ఉండగా అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు, సూర్యాపేట జిల్లాలో ఐదు, నల్లగొండ జిల్లాలో 8 చొప్పున మున్సిపాలిటీ కొనసాగుతున్నాయి. మరో 15 రోజుల్లో మున్సిపాలిటీల పాలక వర్గ సభ్యుల పదవి ముగుస్తుండడంతో ఆశావహులు ఇప్పటినుంచే తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.

# నేటి నుండి కల్లూరులో రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు

*నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో ఈనెల 11,12 తేదీలలో రాజీవ్ అన్న యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు, ఈ పోటీల లో పాల్గొనదలిచినవారు 500 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి ఆయా జట్ల పేర్లను నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు, ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 30016, ద్వితీయ బహుమతి 25016, తృతీయ బహుమతి 20016, చతుర్ద బహుమతి 17016, పంచమ బహుమతి 15016, షష్టి మ బహుమతి12016, సప్తమ బహుమతి 10016, అష్టమ బహుమతి 8016, నవమ బహుమతి 7016, ఇవ్వనున్నట్లు నిర్వాహకులు వివరించారు, ఆసక్తిగల కబడ్డీ జట్లు తమ పేర్లను నమోదు చేయించుకుని విజయవంతం చేయాలని కోరారు

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి10, ప్రభాతవార్త:*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామున శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వార్ల గ్రామోత్సవం జరిగింది. ఉదయం నుండే దేవాలయంలో స్వామి వారి ఉత్తరదర్శనం కోసం భక్తులు బారులు తీరారు . వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయంలో గోపూజ ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా వేకువజామున సుప్రభాత సేవ, ఆరాధన, మంజలి ఉత్సవం లో బాగంగా గోదా అమ్మవారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి, కుంకుమార్చన తదితర నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిపారు . గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు , ఆండాళ్అమ్మవారికి ఇరవై ఆరవ పాశురం విన్నవించారు. అనంతరం



భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్, పాలకవర్గ సభ్యులు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరిగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఈవో లక్ష్మణరావు , అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది ,గ్రామస్తులు , భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

*.వేములపల్లి, జనవరి 10 ప్రభాతవాం*

:సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్. ఆశావర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్ల కు 18 వేల రూపాయలు ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న లెప్రసీ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆశావర్కర్లు అందరికీ వెంటనే హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భీమా సౌకర్యం కల్పించాలన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా పాలకులు మారుతున్నా ఆశావర్కర్ల



పట్ల నేటికి ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేదుకు ఆశావర్కర్ల సాయి శక్తుల కృషి చేస్తున్నా కూడా ఇంకా వారి ప్రధానమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవ ుతున్నారు య న్నారు. తక్షణమే యుద్ద ప్రాతిపదికన ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాల్లు రాధిక, రజిత, రేణుక, నాగమ్మ, ఝాన్సీ , లక్ష్మమ్మ, డీవైఎఫ్ఐ మండల నాయకులు వడ్డగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలోఈనెల 11న ఉదయం 10 గంటలకు సంక్రాతి పండుగ సందర్భంగా వెంకటరమణ థియేటర్ సమీపంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవి వనిత క్లబ్బుల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోశాధికారులు ఈగ శ్రీనివాసరావు, కట్టమూరి విజయ,ఐయిత కృష్ణ సుమంత్, గరిణె జ్యోతి ,నకిరేకంటి వంశీ చెరుకు కవిత లు శుక్రవారం తెలిపారు, ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆకర్షణియమైన ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి మహిళ లకు బహుమతులు ఇవ్వనున్నట్లు, పోటీలలో పాల్గొనె మహిళలు ముగ్గుల కలర్స్ తెచ్చుకోవాలని తెలిపారు, అధిక సంఖ్యలో నేరేడుచర్ల పట్టణ పరిసర ప్రాంత మహిళలు పాల్గొని ముగ్గుల పోటీలను జయప్రదం చేయాలని కోరారు

# ఘనంగా ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి..ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త*

ముక్కోటి (వైకుంఠ) ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)-మాధవి దంపతులు పట్టణంలోని హౌసింగ్‌బోర్డుశ్రీ వెంకటేశ్వరస్వామి, గీతామందిర్‌లోని శ్రీకృష్ణ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు భక్తి భావంపెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అదే



విధంగా పట్టణంలోనిఈదులగూడలో శ్రీసీతారామచంద్రస్వామి అలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించి వైభవంగా గోదారంగనాథ స్వాములను పూజించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బండి యాదగిరిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మన్నెం దేవకమ్మ-లింగారెడ్డి, చల్లా నాగమ్మ-వెంకన్నయాదవ్, నాయకులు పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్, వెంకన్న, హెడ్‌కానిస్టేబుల్ మాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు ప్రత్యేక పూజలు



నిర్వహించారు.శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి, పార్వతి వర్ధిని సమేత అగస్తేశ్వరస్వామి వారి దేవాలయానికి తెల్లవారుజాము నుండే భక్తులు బారులు తీరారు.ఈ సందర్భంగా అలయ నిర్మాణకర్త మిర్యాలగూడ మాజీ ఎఎంసి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి-మమత దంపతులు స్వామివార్లకు అభిషేకాలు నిర్వహించగా భక్తులుఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, గోపి, యాదగిరిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌సుగుణ, నాగేందర్, ఎల్లయ్య, రవి, అంజనేయులు, వెంకన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని శ్రీదేవి భూదేవిసమేత కళ్యాణం వెంకటేశ్వరస్వామి దేవస్థానం, సరస్వతి అమ్మవారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఉత్తరధార దర్శనానికి ప్రజలు పలు గ్రామాల నుండి భారీ సంఖ్యలోతరలించి స్వామి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, అలయ ధర్మకర్త శరత్‌బాబు, ఎంపిడిఓ శేషగిరిశర్మ, గ్రామకార్యదర్శి గాయత్రి, రామకోటేశ్వరరావు, ఈఓ కాటూరి రామచంద్రప్రసాద్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో శ్రీనివాస్‌నగర్ అదర్శనీయం

*మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త*



జన్మనిచ్చిన స్వస్థలానికి సేవ చేయాలనే దృక్పధంతో ప్రజా మనిషిగా, అదర్శ దృక్పధం గల సర్పంచ్ బోగవెల్లి వెంకటరవ ణచౌదరి(బాబి)గ్రామాభివృద్ధికి స్వచ్ఛందంగా సేవలందించడంలో భాగంగా ప్రభుత్వ పథకాల అమలులో శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీని అదర్శవం తంగాతీర్చిదిద్దారని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి జయరాం అన్నారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీలో శుక్రవారంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రతినిధి జయరాంతో పాటు, రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతినిధులు సెల్వరాజ్, నజీర్‌లు స్థానిక తాజా మాజీ సర్పంచ్ వెంకటరమణచౌదరితో కలిసి గ్రామస్థాయి ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు, అశా కార్యకర్తలు స్వయం సహాయ సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అయన పదవీకాలంలోకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాభివృద్ధికి కొరకు చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల నిర్వహణతో పాటుపారిశుద్ధ్య నిర్వహణకు స్వచ్ఛభారత్, స్వచ్ఛ గ్రామీణ్ కార్యక్రమంలో ఇంటింటి తడి, పొడి చెత్త సేకరణ సెగ్రిగేషన్‌కు తరలింపుఎరువు తయారీని అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ ఎరువు తయారీలో గల లోపాలను గుర్తించి వాటిని సమర్ధవంతంగా అమలు చేసేందుకుప్రతి గ్రామం నుండి ఇద్దరు గ్రీన్ అంబాసిడర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రతినిధులు పాలసీడాక్యుమెంటేషన్ తయారీలో ప్రతిపాదనను పరిగణంలోకి తీసుకుంటామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల సమర్ధ నిర్వహణలో గ్రామపంచాయతీకి పలు జాతీయ, రాష్ట్ర, జిల్లాస్థాయి అవార్డులు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌బిఎం ప్రతినిధిమోహిద్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఏ ఏం సి చైర్మన్ సత్యం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రధానమైన పాడి పరిశ్రమకు మూలమైన పశు సంపదని కాపాడుకునేందుకు వాటికి వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు చర్యలు చేపడుతూ వాటిని సంరక్షించుకు నేందుకు ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ( సత్యం) అన్నారు. నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశుసం వర్ధక శాఖ సౌజన్యంతో శుక్రవారం మండలంలోని కామారెడ్డి గూడెం లో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిడమనూర్ పశుసం వర్ధక శాఖ సహాయ సంచాలకులు జూలకంటి రంగారెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ చందూరి నాగేంద్ర తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ రైతులు తమ పశు సంపదను



సంరక్షించుకునేందుకు వాటికి సోకే వ్యాధుల నివారణకు ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్ కమిటీ పని చేస్తుందన్నారు. ఈ శిబిరంలో 8 10 గొర్రెలకు,110 మేకలకు నట్టల మందు తాగించ`డంతోపాటు 20 నల్ల జాతి పశువులకు గర్భకోశ చికిత్స అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి తోట చందర్ రావు, మాజీ జెడ్పిటిసి ధనావత్ భారతి, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, దానావత్ భాస్కర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ పరశురాములు, నాయకులు మారయ్య, అమరేందర్ రెడ్డి, పశువైద్యు లు సుధాకర్ నాయక్, సిబ్బంది వెంకటేశ్వర్లు, కృష్ణ, గోపాల మిత్రలు సైదులు, శీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు అభినందనీయం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దుబ్బ క్వార్టర్స్ ప్రాథమిక పాఠశాలకు కుమ్మరి రాములు జ్ఞాపకార్థం ఆయన భార్య సోమమ్మ వారి కుమారుడు కుమ్మరి శ్రీనివాస్(లీ.)రూ 40,000/ విలువగల లినిదీ టీవీ ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యక్ష కృత్యాధారణ బోధనకు ఈ టీవీ ఎంతో ఉపకరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం దాత సోమమ్మ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పానుగోతు హనుమానాయక్ ఆధ్వర్యంలోని ఉపాధ్యాయ బృందం సన్మానించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు వేసిన ముగ్గులకు స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డితో కలిసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ నర్సయ్య తదితరులున్నారు.

# మిర్యాలగూడ వార్త

## విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

### ఎంఈఓ బాలునాయక్

*మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నారని మిర్యాలగూడ మండల విద్యాధికారిలావూరి బాలునాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూజిల్లా వ్యాప్తంగా పేద విద్యార్థుల విద్య కొరకు కస్తూర్తి ఫౌండేషన్ ఎంతో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కస్తూరి ఫౌండేషన్‌జిల్లా కో-అర్డినేటర్ గుడిపాటి కోటయ్యయాదవ్ మాట్లాడుతూ విద్యార్థినీలు ఖచ్చితమైన లక్ష్యాన్ని నిర్ధేశించుకొని మార్గదర్శనం, సమాజం కోసంపాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు ఫౌండేషన్ నిరంతరాయంగా 8ఏళ్ల నుండి పలు సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అనంతరం జాతీయ నాయకుల చిత్రపటాలను ఎంఇఓ బాలునాయక్ చేతులమీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాష్యానాయక్, ఉపాధ్యాయులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, వి.జానయ్యగౌడ్, లక్ష్మినారాయణ,ఉషారాణి, ఇందిరా, అదిలక్ష్మి, యుగేందర్, వెంకటలక్ష్మి, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అర్టీసి డ్రైవర్‌పై దాడి కేసులో నిందితుడు అరెస్ట్

*మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త*



విధుల్లో ఉన్న అర్టీసి డ్రైవర్‌పై దాడి చేసిన కేసులో నిందితుడిని శుక్రవారం మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.ఎస్ఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం..గత నెల 18న మిర్యాలగూడ అర్టీసి బస్టాండ్ ప్లాట్ ఫామ్-3 వద్ద నూనావత్ అఖిల్ అనే వ్యక్తి తన బైక్‌ని అడ్డంగా నిలిపి ఉంచాడు. ప్లాట్‌ఫామ్ నుండి బైక్ ప్రక్కకు తీయమన్న అర్టీసి బస్సు డ్రైవర్ గండికోట శ్రీనివాస్‌పైఅఖిల్ దుర్భాషలాడి దాడి చేసి గాయపరచాడు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగాన్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదిన పూజలు

*త్రిపురారం. ప్రభాతవార్త*

: శ్రీ విష్ణుకు ప్రియమైన పవిత్ర మార్గశిర మాసంలో వచ్చే వైకుంఠ ( ముక్కోటి)ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో వైష్ణవ దేవాలయాలతో పాటుపలు దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారు భక్తులకు అభయ ప్రదానం చేస్తారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వేదశ్రీ రాజు అయ్యగారు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యుడు ఉత్తరాయాణి కి మారే ముందు వచ్చే ధనుర్మాస ఏకాదశి నే ముక్కోటి, వైకుంఠ ఏకాదశిగా పిలుస్తారన్నారు. ఈ పర్వదినం రోజు వైకుంఠ ద్వారాలు తెరుచుకొని ఉంటాయని, శ్రీ మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో కలిసి భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనం ఇస్తారన్నారు. ఈనెల 14న మండలంలోని బొర్రాయి పాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి, రంగనాథు ల కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

*నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త*

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, ఆయన శుక్రవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో ఎన్ ఆర్.ఇ.జిఎస్ 10 లక్షల రూపాయలతోమంజూరు అయిన సిసి రోడ్డు పనులకు మాజీ జెడ్పిటిసి రాపో నర్సయ్య మార్కెట్ వైస్ ఛైర్మెన్ సురేష్ రెడ్డి ల తో కలిసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటి పారుదల . పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలో వివిధ గ్రామాల లో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి 70 లక్షల రూపాయలునిధులుమంజూరు అయినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్రంలోనే అభివృద్ధిలో హుజూర్ ప్రథమ స్థానంలో నిలిపే విధంగా నిరంతరం కృషి



చేస్తున్నారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ ఈ ప్రదీప్ గ్రామ పార్టీ అధ్యక్షులు మోదాల వెంకట సైదులుమార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగపాటి సైడిరెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్ బుర్రి శ్రీను, అంకుష్, జలీల్, గంట సైదులు,రాపోలు అబ్రహం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగం పై ఉక్కు పాదం

*నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త*

మత్తు పదార్థాలు వినియోగించిన విక్రయించిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ హెచ్చరించారు, శుక్రవారం నేరేడుచర్ల లోని పినాకిల్ హై స్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్న మనం మూఢనమ్మకాలు నమ్మకూడదని తెలిపారు,సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ ఓటిపివివరాలు ఇతరులకు తెలపవద్దని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని మెసేజ్ లలో వచ్చే బ్లూ



లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని కోరారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ అతివేగంగప్రయాణించవద్దు అని కోరారు అనంతరం కళాకారులు ప్రదర్శించిన పలు సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో పినాకిల్ హై స్కూల్ ప్రిన్సిపల్ మదార్ పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్ నాగరాజు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, నాగార్జున విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## బెల్లం విక్రయాలపై ఆంక్షలు తగదు

*నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త*

సంక్రాంతి పండగ సందర్భంగా బెల్లం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ ఆంక్షలు విధించవద్దని అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారుశుక్రవారం ఆయన నేరేడుచర్లలో మాట ్లాడుతూ మూడు రోజుల లో హిందువుల కు అత్యంత ప్రీతిపాత్రమైన సంక్రాంతి పండుగ వస్తున్నందనిపిండివంటల్లో బెల్లం ప్రాముఖ్యత నెలకొన్నందున తక్షణమే బెల్లం విక్రయాలపై పెట్టిన ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ప్రతి హిందువుల పండుగ కు అధికారులు ఈ విధంగానే ప్రవర్తిస్తున్నారని, ఇతర మతస్తుల పండుగలకు తోఫాలు,



కొత్తబట్టలు అందిస్తూ వస్తున్న పాలకులు హిందువుల పండుగ పట్ల వివక్షత చూపడం తగదని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్, ఇన్సాఫ్ నాయకుడు ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు

## పేద మహిళలకు ఉచిత దుప్పట్ల పంపిణీ

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 10, ప్రభాత వార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గల గుడ్ న్యూస్ ప్రార్థన మందిరంలో పేద మహిళలు 30 మందికి దుప్పట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మి న్న అనే విధంగా చలికాలం లో నిరు పేదలకు దుప్పట్ల ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభు ఏసుక్రీస్తు శిలువ వేసిన తర్వాత మూడో రోజు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రతి ఒక్కరు శుభవార్తను విన్నట్లుగా భావిస్తారన్నారు. ఏసుక్రీస్తు నడిచిన నిజమైన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో దైవజనులు ఈడిగ సురేష్,దైవజనురాలు బిందు, ఏసుబాబు, రాబిన్సన్ మనోజ్, చర్చి పాస్టర్ ఊటుకూరి రాజు, ప్రిస్కిల్ల, సంఘస్తులు పాల్గొన్నారు



## గరుడ వాహనంపై వేంచేసిన నారాయణుడు

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 10, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతఃకాలంలోనే భక్తుల గోత్రనామాలతో విష్ణుసహ స్రం,గోదా, రామానుజాష్టోత్త రాలు చేశారు. తిరుపావైని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. తదుపరి పెద్ద గరుడ వాహనంపై సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామి వారిని అధి ష్టింప చేసి ఉత్తర ద్వార దగ్గర కు చేర్చారు. ఉత్తరద్వారాన్ని మామిడి, పూలమాలలతో అలంకరించి, పట్టు వస్త్రాలతో తెర ఏర్పాటు చేశారు. తదుపరి స్వామి వారి వాహనాన్ని భక్తులే బోయులుగా ఉత్తర ద్వారం దగ్గరికి చేర్చారు. పురాతన కాలం నుండి కూడా ఈ దేవాలయం ఉత్తర దిశలో నిర్మించి ఉండడం ఒక గొప్ప ప్రాముఖ్యతను సంతరించు కుంది.ధూప దీప నైవేద్యాలు సమర్పించి, మేళతాళాల నడుమ స్వామివారి దర్శనాన్ని భక్తులు చేసుకున్నారు. అలవైకుంఠ పురం నుండి నారాయణుడు విచ్చేసిన అద్భుత దృశ్యాన్ని అర్చకులు ఆవిష్కరింపజేశారు. వేలాది గా వచ్చిన భక్తులు క్యూ లైన్ లో స్వామిని దర్శించుకున్నారు. మహిళలు మంగళహారతులతో దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. స్వామిని కనులారా దర్శించుకోవడానికి భక్తులు పోటీపడ్డారు. సాయంత్రం దాకా భక్తుల రద్ధి కొనసాగుతూనే ఉంది. దేవాలయం ఈఓ గుజ్జుల కొండారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు గుండా రమేష్, నందయ్య, బెల్లంకొండ సైదులు గౌడ్, మహిళలు వెన్న పద్మ ద్మ ,వంకాయల పద్మ, భారత, పిచ్చమ్మ, అర్చకులు నరసింహ చార్యులు, భాస్కరా చార్యులు, మురళీ కృష్ణమా చార్యులు, జగన్నాథచార్యులు, వెంకట నరసింహ చార్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

*హుజూర్ నగర్ రూరల్, జనవరి10 , ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని ఏంఈవో సైదానాయక్, పూర్వప్రధానోపాధ్యాయులు అంకతి అప్పయ్య లు అన్నారు. శుక్రవారం మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన రామినేని వీరస్వామి తన తండ్రి రామినేని నర్సయ్య జ్ఞాపకార్థం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు క్రీడాదుస్తుల్ని బహుకరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితం కాకుండా సామాజిక దృక్పథంతో తాను పనిచేస్తున్న పాఠశాల లో ని విద్యార్థుల పట్ల ఆ చంచలమైన ప్రేమను కలిగిఉండాలని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి తల్లిదండ్రులు గర్వపడే స్థాయిలో ఉండాలని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ బడి మనదే బాధ్యత మనదే అనే దృక్పథంతో పనిచేస్తే ప్రభుత్వ విద్యారంగం వికసిస్తుందని పేర్కొన్నారు. దాత రామినేని వీరస్వామి ని పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## అలరించిన తల్లిదండ్రుల ఆటల కార్యక్రమం

*హుజూర్ నగర్ టౌన్, జనవరి10, ప్రభాతవార్త:*



హుజూర్ నగర్ పట్టణం లోని ఎస్ ఆర్ ఎమ్ బ్రైట్ బీస్ స్కూల్ నందు సంక్రాంతి సదర్భముగా శుక్రవారం పిల్లల తల్లులకు, విద్యార్థులకు మరుగున పడుతున్న ఒకనాటి ఆటల పోటీలు నిర్వహించి ఉల్లాసంగా ఉత్సాహంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల తల్లుల కోసం నాటి సాంప్రదాయ ఆటలు పాటలు ఉప్పలకుప్ప, చెమ్మా చెక్క, గోటిళ్ళు, గోలికాయలు, సంధ్య, గొబ్బమ్మ లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందర్నీ ఆకట్టుకున్నాయి. తల్లులంతా ఉత్సాహంగా హాజరై చిన్నారి విద్యార్థులతో కలిసి తమ చిన్ననాటి ఆటలాడి వారిని సంతోషాల్లో ముంచెత్తారు. చిన్నారుల తల్లి తండ్రులు మాట్లాడుతూ ఇలాటి కార్యక్రమం తో మాకు చిన్నతనాన్ని గుర్తు చేశాయని అన్నారు. ఈ ఆట లలో పాఠశాల లో సంక్రాంతి రంగవల్లుల వాతావరణం నెలకొన్నది.ఆటల పాటలలో గెలుపొందిన వారికి బహుమ తులు అందజేశారు. ఈ సంబరా ల్లో పాఠశాల కరస్పాం డెంట్ కేశినేని శ్రీదేవి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనినారు.

## నేరేడుచర్లకు చేరిన వేయి గొంతులు లక్ష డప్పుల రథయాత్ర

*నేరేడుచర్ల జనవరి 10 ప్రభాతవార్త*

ఎం ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన వేయి గొంతులు లక్ష డప్పులరథయాత్రశుక్రవారం రాత్రి నేరేడుచర్లకు చేరింది. ఈ సందర్భంగా పలువురు ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్ సి వర్గీకరణ రిజర్వేషన్ ను వెంటనే అమలు జరిగే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ రథయాత్రలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరి మల్లయ్య. మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్. ఎం ఆర్ పి ఎస్ నాయకులు ఎడవల్లి చంద్రయ్య. రణపంగా నాగయ్య. భరత్. బోడ సునీల్. యడవల్లి అరుణ్. పల్లె పంగు నాగరాజు. ఇంజమూరి పున్నయ్య. ఇంజమూర్ రాజేష్. వడ్లమూడి ఉపేందర్. మంద బిక్షం. ఇంజమూరి నాగేష్ .బట్టు మధు తదితరులు పాల్గొన్నారు

## అడ్డగోలుగా ఆరోపణలు చేయడం సరికాదు

*తుర్కపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త)*

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజా ధారణ పొందుతున్నాడని ఓర్వలేక అసత్యా ఆరోపణలు చేయడం సరి కాదని మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీర్ల ఐలయ్య భూ అక్రమాలకు, అవినీతి కి పాల్పడుతున్నారని అవినీతి నిరూపించకపోతే యాదగిరిగుట్ట స్వామి వారి పాదాల వద్ద ముక్కు నేలకు రాయడానికి సిద్ధమా అని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతకు సవాలు విసురుతున్నట్లు అన్నారు. అధికారం కోల్పోయి, మతిస్థిమితం సరిగా లేక అడ్డగోలుగా ఆరోపణలు చేయడం తగదని అన్నారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూ తో బీర్ల ఐలయ్యకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు బీర్ల ఐలయ్య బినామీలు ఎవరో నిరూపించాలని అన్నారు. 150 డాక్యుమెంటులో తన అనుచరుల పేర్లు ఒకటి ఉన్న బీర ఐలయ్య తో రాజీనామా చేపిస్తామని అన్నారు. నిరూపించకపోతే గొంగిడి సునీత రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని అన్నారు. అసత్య ఆరోపణలు చేస్తే రాబోవు కాలంలో



ఆలేరు నియోజకవర్గంలో తిరగనియ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,సీనియర్ నాయకుడు ఎలగల రాజయ్య, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బోరెడ్డి హనుమంత రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సున్నాయిల రఘు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, మాజీ సర్పంచులు సోముల్ల వెంకటేష్, ఎలగల వెంకటేశ్వర్లు ,తుర్కపల్లి పట్టణ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, సుధాకర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అపర భగీరధుని పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

*ఆలేరు జనవరి 10 (ప్రభాతవార్త)*

ఆలేరు నియోజకవర్గ జలదాత అపర భగీరధుడు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు అని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక బీర్ల అయిలయ్య పై అనుచిత వాక్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యే మతి లేని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై అబాండాలు వేయడం తగదు అని, ఎలాంటి అవాస్తవాలు తెలియకుండా ఆలేరు ఎమ్మెల్యే పై భూమి ఆక్రమణ ఆరోపణలు చేస్తున్నారని తీవ్రంగా ఖండిస్తున్నామని అని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం ఏ ఎజాజ్, కంద్రాజ్



వెంకటేశ్వర్లు రాజు, కౌన్సిలర్ గుత్త సమంతకా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి,సింగల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కుళ్ళ నర్సింహులు,మాజీ ఎంపీటీసీ ఎండి జాన్, ప్రకాష్ రెడ్డి, బీదని భాస్కర్, జెట్టా సిద్దులు, జహంగీర్, సుంకరి విక్రమ్, మన్నే సంతోష్, కాసుల భాస్కర్,సురేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

*ఆలేరు జనవరి 10 (ప్రభాతవార్త)*



రైతు సమస్యలు పరిష్కరించకుండా రైతులను పూర్తిగా విస్మరించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమార స్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా ద్వారా 15000 రైతు కూలీలకు 12,000, అదేవిధంగా ధరణి తొలగించి భూ భారతి ఏర్పాటుచేసి రైతుల భూ సమస్య పరిష్కరిస్తానని ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడిచిపోతున్న పట్టించుకోవడం లేదన్నారు.పంట రుణమాఫీ 2 లక్ష రూపాయలు రైతులు అందరికీ లబ్ది చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను బిజెపి పార్టీ ఎండగడుతుందని బిజెపి రాష్ట్ర కార్యాలయం పై నాయకులపై దాడులు చేయిస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్వో అంజిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీనివాస్ ,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సురేందర్ రెడ్డి, , ఉపాధ్యక్షులు మాసపేట రాజు గౌడ్ ఓబిసి మండల ప్రధాన కార్యదర్శి అంకం రాజు నాయకులు వడ్డేపల్లి కిషన్, శేషత్వం అమరేందర్, బైరి మహేందర్, గాజరాజుల శంకర్, శ్యామల శ్రీకాంత్, ఎలగల వెంకటేష్, గాదె వాసు, చుక్క రాజు గిరిబోయిన పరశురాములు, కూరెల్ల అజయ్, కొత్తపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# కొంతం మోహన్ రెడ్డి గొంగిడి సునీతపై ఆరోపణలు మానుకోవాలి

*మోటకొండూర్ (ప్రభాతవార్త) జనవరి 10*

కొంతం మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతపై అసత్య ప్రచారం మానుకోవాలని టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు హెచ్చరించారు మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పూటకో పార్టీ మార్చుతూ సర్పంచ్, ఎం పి టి సి,జెడ్పిటిసి గా గెలుపొంది గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం చేసి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ల సహకారంతో బయటపడ్డ విషయం అప్పుడే మర్చిపోయి కొంతం మోహన్ రెడ్డి మాట్లాడుతున్నాడని మండల బి ఆర్ ఎస్ నాయకులు ఎగ్గిడి క్రిష్ణ, మాజీ కో ఆప్షన్ మెంబర్ యం డి బురాన్ లు ఆరోపించారు. ఇసుక మాఫియా నడిపింది ఈ కొంత మోహన్ రెడ్డి కాదా అని ఆరోపించారు. మండల



కేంద్రంలోఅందరికీ తెలుసని , గొంగిడి సునిత మతి భ్రమించిందని మాట్లాడిన కొంతంకు తెలుసో లేదో గాని దొంగ దందాలు చేసే వాళ్ళకి కాలమైతే దగ్గరపడిందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వన్నాల అంజిరెడ్డి, సీనియర్ నాయకులు బొలగాని లక్ష్మీనారాయణ, శ్రీశైలం, దడిగ మధు, ఎలేందర్, బోట్ల ప్రశాంత్, బాలకృష్ణ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు

## అలయ అభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలి

*భువనగిరి రూరల్ జనవరి 10 (ప్రభాతవార్త)*

:భువనగిరి పట్టణంలోని అతి ప్రాచీన స్వయంభు శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పాలకమండలి నూతన కమిటీ ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ మేకల లక్ష్మి నూతన పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించి, అనంతరం చైర్మన్ గా కొల్లూరి రాజు చేత ప్రమాణ స్వీకారం చేశారు. , పాలక మండలి సభ్యులు ఎంఎల్ఏని శాలువాతో సన్మానించారు. రేఖా బాబురావు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రమోద్ కుమార్, ఎండి అవేస్ చిస్తీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు దర్గాయి హరిప్రసాద్ ,మంగ ప్రవీణ్ శ్రీనివాస్, దేవరకొండ నరసింహ చారి, బాలరాజ్, నరసింహ, రఘుబాబు,ప్రదీప్, ఎండి మజార్, డాకూరి ప్రకాష్, గ్యాస్ చిన్న పాల్గొన్నారు.




## ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన లింగాల సత్యం

*తుర్కపల్లి, జనవరి 10 (ప్రభాతవార్త)*



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు లింగాల సత్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అన్నివేళలో అందుబాటులో ఉండి ముదిరాజు కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాగుల నరసింహ, ప్రధాన కార్యదర్శి దాసరి పెంటయ్య, డైరెక్టర్ గుర్రాల కనకయ్య ,బోయిని కనకయ్య, బోయిన పోచయ్య, రావుల నర్సింలు, రావుల శ్రీను, రాగుల హనుమంతు, సభ్యులు పాల్గొన్నారు

## బీర్ల ఐలయ్య ను రాజకీయంగా ఎదుర్కోనలేక అసత్య ఆరోపణలు

*మోటకొండూర్ (ప్రభాతవార్త) జనవరి 10*



ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ను రాజకీయంగా ఎదుర్కో లేక బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అసత్య ఆరోపణలు చేస్తున్నారని , బహిరంగ చర్చలకు రావాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మాజీ జడ్ పి టి సి లు కొంతం మోహన్ రెడ్డి, గంగపురం మల్లేష్ లు సవాల్ విసిరారు.వారు శుక్రవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి సాగు నీరు అందిస్తూ ప్రజల కోసం పని చేస్తున్న నాయకుడికి వస్తున్న ప్రజా ధారణ చూసి ఓర్వ లేక అక్కసుతో బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సునీతకు మొన్న పదవి పోయింది, ఇవాళ మతిపోయిందని, ఏ ఆధారం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు ఎవరో రిజిస్ట్రేషన్ చేసుకుంటే మా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు అంట కట్టడం మాజీ ఎమ్మెల్యే సునీతకు బావ్యం కాదని అన్నారు పది రోజుల సమయం ఇస్తున్నామని,అక్రమ రిజిస్ట్రేషన్ లలో మా ఎమ్మెల్యే బీర్ల ప్రమేయం ఉందని నిరూపిస్తే మా ఎమ్మెల్యే రాజీనామాకు సిద్ధం, లేకపోతే మీరు రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండు రంగం గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్, మండల కార్యదర్శి గిరిబోయిన మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుగ్గ కొమురయ్య, మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జుకంటి మధు, ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటే మల్లేష్, భూమండ్ల ఇస్తారి, వన్నాలా ప్రతాప్ రెడ్డి,రేగు బాలరాజు, కొల్లూరి రంజిత్, భూమండ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

# కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్

*తుంగతుర్తి. జనవరి 10. ప్రభాతవార్త*



రాష్ట్రంలో 10 సంవత్సరాలు పాలించిన అవినీతి ప్రభుత్వం అంతమై ప్రజలకు అభివృద్ధి చేసే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్లో జరిగిన గీత కార్మికుల కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కులవృత్తుల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గీతకార్మికుల రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 275 మంది కల్లు గీత కార్మికులకు మంజూరైన కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుబిడ్డ అని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డికి అవగాహన ఉందన్నారు. గీత కార్మికులకు రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కార్మికులను గుర్తించి వారికి ప్రభుత్వం కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గీత కార్మికులకు ప్రమాద బీమా కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు. నాటి ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు నాలుగు సార్లు మాఫీ చేస్తే, నేడు ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.2 రెండు లక్షలు రుణమాఫీ ఏకధాటిగా చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని అన్నారు. ప్రతి ఒక్కరు సర్వాయి పాపన్న వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ముందుకు కొనసాగాలని కోరారు. ఎస్సారెస్పీ కాల్వ ద్వార నీళ్లను తుంగతుర్తికి తీసుకొచ్చిన ఘనత మాజీ ఎంపీ బి.యన్.రెడ్డిది అన్నారు. నాడు బియన్ రెడ్డి పోరాట ఫలితమే ఎస్సారెస్పీ కాలువల్లో నీళ్లు వస్తున్నాయని తుంగతుర్తి గడ్డపోరాటాల గడ్డ అని తుంగతుర్తి మట్టి ముట్టుకుంటే విప్లవాలు పుడతాయని ఎమ్మెల్యే మందుల సామిల్ అన్నారు. తనను బ్రహ్మండమైన మెజార్టీతో గెలిపించిన ఈ నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకోలేనిది అనిఅన్నారు. ఈ ప్రభుత్వం నిజాయితీగల ప్రజాప్రభుత్వం అని అన్నారు,. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం శాలిగౌరారం మండలానికి చెందిన ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేయాలని కోరుతూ తమ వేతనాల పెంచాలని డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నూతనకల్ సింగిల్ విండో చైర్మన్ నాగం జయసుధ, తహసిల్దార్ పి. దయానంద్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జి.అనసూర్య, ఎంపీడీవో శేషు కుమార్, బిసి వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ గామయ్య, ఎక్సైజ్ సీఐ రజిత, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, నల్లు రాంచంద్రా రెడ్డి, రేగటి రవి, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపూరి శ్రీకాంత్ గౌడ్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, ఎక్సైజ్ సిబ్బంది, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై జాగ్రత్తలు పాటించాలివాహనాలు వేగంగా నడపవద్దు

### డైవర్షన్ బోర్డు లు గమనించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. అదికవేగం తో వాహనాలు నడవద్దు, నిద్ర మత్తులో వాహనాలు నడపవద్దు అని అన్నారు, దూర ప్రయాణం వల్ల అలసిపోవడం, నిద్ర మత్తు కారణంగా ప్రమాదాలకు జరిగే అవకాశం ఉన్నది తగు జాగ్రత్తలు పాటించాలి, వాహనాలు కండిషన్ లో ఉండాలి. చలి ప్రభావం, పొగమంచు ఉంటుంది రాత్రి సమయంలో ప్రయాణంలో డ్రైవర్ అప్రమత్తత అవసరం అని కోరినారు. అత్యవసర సమయంలో రహదారుల అధికారులను లేదా డయల్ 100 కు ఫొన్ చేసి సహాయం పొందాలి. రోడ్డు ప్రక్కన అనధికారికంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు అని విజ్ఞప్తి చేశారు. బారి వాహనాలు ఒక క్రమంలో వెళ్ళాలి, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు అన్నారు. జిల్లా పరిధిలో జాతీయ రహదారి 65 పై విస్తరణ పనులు, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి కాబట్టి అవసరమైన చోట పోలీసు డైవర్షన్స్ ఏర్పాటు చేసి గమనిక బోర్డులు పెట్టడం జరిగినది వాటిని పాటిస్తూ వాహందారులు నెమ్మదిగా వెళ్లాలి అన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారి వెంట గల సూర్యాపేట రూరల్, చివ్వెంల, మునగాల, కోదాడ మండలాల పరిధిలో గల గ్రామాల రైతులు, ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, తప్పుడు మార్గంలో వాహనాలు, పశువులను తీసుకువెళ్లడం ప్రమాదం అని గమనించాలి అన్నారు. పోలీసు సిబ్బంది రోడ్లపై 24 గంటలు గస్తీ నిర్వహిస్తారు, సిఐల పర్యవేక్షణలో జాతీయ రహదారి 65 పై పెట్రోలింగ్ నిర్వహిస్తారు, బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నాం, రహదారి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి తప్పుడు మార్గంలో వాహనాలు నడిపినా, రోడ్లపై న్యూసెన్స్ చేసినా, ఎక్కడపడితే అక్కడ వాహనాలు అపినా కేసులు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నిత్యం వాహనాలు తనిఖీ లు చేస్తూ మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ నిరోధించాలి అని సిబ్బందికి సూచించారు. సంక్రాంతి పండుగ సెలవులు ఉన్నందున స్వగ్రామాలకు దూరప్రాంతాలకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పి అన్నారు. దూరప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి నెంబరు ఫోన్ నెంబరు సంబంధిత పోలీస్ స్టేషన్లో అధికారులకు తెలపాలన్నారు. వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకోవాలన్నారు. ఇల్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని కెమెరాలకు మొబైల్ ఫోన్స్ అనుసంధానం చేసుకోవాలన్నారు. విలువైన వస్తువులను ఇళ్లలో ఉంచవద్దన్నారు. బీరువా తాళాలను కూడా పెంట తీసుకెళ్లాలి అన్నారు. టైమర్ తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ నెంబర్ దగ్గర ఉంచుకోవాలని అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. అనుమానాస్పద కొత్త వ్యక్తుల కదలికలపై డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686026 కు సమాచారం ఇవ్వాలని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

## సూర్యాపేట వార్త

# శ్రీ వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

*తిరుమలగిరి జనవరి 10 ప్రభాతవార్త.*



శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు. తిరుమలగిరి పట్టణంలో మూడు కొండల పైన వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామికి. శుక్రవారం నాడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలగిరి ప్రాంత చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం నుండి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు , శ్రీగోదా సమేత రంగనాథ స్వామి , శ్రీ భగవత్ రామానుజ స్వామి వైకుంఠ ద్వారం నుండి భక్తులను అనుగ్రహించడం జరుగుతుంది. కనుక శుక్రవారం ఉదయం నుండి 7.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దర్శనం ఉండడంవల్ల ఈ దర్శనానికి భక్తులు తండోలుగా ఉదయం నుండే సాయంత్రం వరకు వచ్చి స్వామివారి దర్శనం చేసుకుని తమ గోత్ర నామాలపై అర్చనలు చేయించుకొని , తీర్థ ప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గుడి వద్ద ఎప్పటికప్పుడు ఏర్పాట్లు సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గొట్టిపర్తి వెంకటేశ్వరరావు ఆలయ పూజారి రఘువర్ధన్ స్థానిక ఎస్సై సురేష్ కోఆప్షన్ నెంబర్ బత్తుల శ్రీధర్ రావు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు

# ప్రజలకు అందుబాటులో ఉండాలి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట )*

జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం సూర్యాపేట సబ్ డివిజన్



డి.ఎస్.పి కార్యాలయాన్ని సందర్శించారు. ఎస్పి డి.ఎస్.పిరవి, డివిజన్ సీఐ లు స్వాగతం తెలిపినారు. ముందుగా డి.ఎస్.పి కార్యాలయ అవరనంలో మొక్కలు నాటారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి పోలీసు సేవలు అందించాలని సూచించారు. అనంతరం కార్యాలయం రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షించారు, రౌడి షిటర్స్, సస్పెక్ట్ పై నిఘా ఉంచాలి ఆదేశించారు. కేసులు, పిర్యాదులు పెండింగ్ ఉంచకుండా క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లను, సర్కిల్ ఆఫీసుల పనితీరు పరిశీలించాలని డీఎస్పీకి తెలిపినారు. ఎస్పి వెంట డీఎస్పీ రవి, మునగాల సిఐలు లు రాజేషేఖర్, వీర రాఘవులు, శ్రీను, రఘువీర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, డిసిఆర్బి ఎస్ఐ యాకూబ్, ఎస్పి సీసీ సందీప్, డిసిఆర్ బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి,

# యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

## కలెక్టరేట్ ముందు డివైఎఫ్ఐ ధర్నా

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని, అలాగే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపును విరమించుకోవాలని డివైఎఫ్ఐ(భారత ప్రజాతంత్ర యువజన సమైక్య) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి అనంతరం పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయల నవీన్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా యువతకి యూత్ డిక్లరేషన్ పేరుతో 5 హామీలను ఇవ్వడం జరిగింది. ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ,జాబ్ క్యాలెండర్ ద్వారా నియమకాలు చేపడతామని ,నిరుద్యోగ భృతి 4000 రూ.,.లు ఇస్తామని, యూత్ కమిషన్ ఏర్పాటు చెస్తామని చెప్పింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినది. కానీ ఇప్పటి వరకు యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయలేదు. జాబ్ క్యాలెండర్ ప్రకటించారే తప్ప దాని ప్రకారం అమలు చేయడం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచాలనే ప్రతిపాదన చేస్తుంది. దీంతో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రాకుండా తీవ్రమైన అన్యాయం జరుగుతది. గత 10 ఏండ్ల నుండి నిరుద్యోగ యువత ఉద్యోగాలకై ప్రీపేర్ అవుతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వ పదవి విరమణ వయస్సును పెంచాలనే ప్రతిపాదన ను ఉపసంహరించుకోవాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) సూర్యాపేట జిల్లా కమిటి డిమాండ్ చేస్తున్నాము లేని పక్షం లో జిల్లా మొత్తం యువత నీ కూడా గట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం ఆని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు కేశగాని భద్రయ్య గోబ్బి అబ్బురాం కమళ్ళ కిరణ్, ఎలుగు మధు తుమ్మ సతీష్, బచ్చలకురా సురేందర్, జిట్టేబోయిన అరవింద్, నొసిన గోపీ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ఆదిమహావిష్ణు కల్యాణోత్సవ వేడుకలు

## పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*చౌటుప్పల్, జనవరి 10 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో స్వయంభు ఆది మహా విష్ణువు దేవాలయంల 9వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉత్తర వైకుంఠ ద్వార దర్శనమం, లక్ష్మీ, హనుమాన్, మూల మంత్ర మహోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి–లక్ష్మి దంపతులు ముఖ్య అతిధిగా పాల్గొని కల్యాణోత్సవం నిర్వహించారు. దేవతామూర్తులకు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆది మహాష్ణువును వేడుకున్నామన్నారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సహిత ఆదిమహావిష్ణు స్వామి వారి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. వేడకల్లో



కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనయుడు కోమటిరెడ్డి సంకీర్త్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి–పుష్ప, బూడిద యుగేందర్‌రెడ్డి, గాలి గోపురం దాత బక్క బీమిరెడ్డి–మంజుల దంపతులతో పాటు గట్టు సుధాకర్, ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు. అదే విధంగా వలిగండ రోడ్డులోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ స్వామి దేవాలయంలో వైకుంఠ ముక్కోటి ఏకాదశమి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు–సంధ్య, ఆలయ చైర్మన్ పగిళ్ల రామచంద్రం, నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి టోల్‌గేట్‌కు తాకిన ‘సంక్రాంతి’ ట్రాఫిక్

## రాకపోకలను సులభతరం చేసిన పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు

*చౌటుప్పల్, జనవరి 10 ప్రభాతవార్త*




హైద్రాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులతో శుక్రవారం కిటకిటలాడింది. కిలో మీటర్ల దూరం వాహనాలు పేరుకపోయాయి. గంటలు గడిస్తే తప్పా టోల్ గేట్ దాటే పరిస్థితి లేకుండా పోయింది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో ఉంటున్న సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు ప్రత్యేక వాహనాలను తీసుకుని స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. రెండో శనివారం, ఆదివారం సెలవులు కావడంతో సీమాంధ్రులు ముందస్తుగానే తమ సొంత ప్రాంతాలకు భారీ ఎత్తున తరలి వెళ్తున్నారు. సోమవారం, మంగళ, బుధవారాల్లో బోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలు కావడంతో ఆంధ్ర, కోస్తా ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ఇంటి బాట పట్టారు. శుక్రవారం పాఠశాలలు, కార్యాలయాలు ముగియగానే హైద్రాబాద్ నుంచి సాయంత్రం పూట వాహణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని తంగడపల్లి, బసా ్టండ్ వద్ద చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆదేవాల మేరకు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్, ట్రాఫిక్ పోలీసులు, ప్రత్యేక పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు పంతంగి టోల్ ప్లాజా ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుని పట్టణంలో జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించారు.

# ట్రినిటీ విద్యా సంస్థల్లో కన్నుల పండుగగా భోగి వేడుకలు

*చౌటుప్పల్, జనవరి 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం భోగి, సంక్రాంతి, కనుమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ మనం జరుపుకునే ప్రతి పండుగ ప్రకృతితో మమేకమై ఉంటుందని, ఈ పండుగ సంక్రమణం అనగా మార్పు ప్రకృతిలో జరుగుతున్నందున ఈ మార్పును మనం ఆహ్లాదకరంగా అనుభవించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు బోగిపళ్లు పోయడం, బోగి మంటలను ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు–సంధ్య దంపతులు ముఖ్య అతిధిగా పాల్గొని బోగి మంటలను మండించారు. వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు



పాల్గొన్నారు. అదే విధంగా శ్రీ గాయత్రి పాఠశాలలో సైతం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో విద్యా సంస్థల చైర్మన్ బండారు మయూరిరెడ్డి, కరస్పాండెంట్ బీమిడి సుభాష్‌రెడ్డి, చెన్నగాని ఆంజనేయులు, ఇంటర్ ప్రిన్సిపల్ దయాకర్, ఆంజనేయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

*చౌటుప్పల్, జనవరి 10 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయాభివృద్ధి చెందేలా పాటుపడదామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి వేడుకల్లో భాగంగా ఆలయాన్ని సందర్శించి ఉత్తర ద్వారం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలాజీ రామకృష్ణ దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షునిగా నాగిళ్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా ఊదరి శంకర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎలకరాజు మల్లేశం, ఉపాధ్యక్షులుగా చింతల ప్రభాకర్‌రెడ్డి, ఊదరి శ్యామ్‌సుందర్, ఉష్కాగుల శ్రీనివాస్, కోశాధికారిగా కానుగు శేఖర్, సహాయ కార్యదర్శిగా తూర్పునూరి మల్లేశం, ప్రచార కార్యదర్శిగా తూర్పునూరి నర్సింహా, ఆరుట్ల లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శిగా గట్టు పవన్, అనంతుల నర్సింహా, నకరకంటి శ్రీశైలం, చెవ్వగోని మహేష్, చామకూర రాజయ్య, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, గౌరవ సలహాదారులుగా చింతల దామోదర్‌రెడ్డి, చిక్క నర్సింహా, నాంపల్లి శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, దాచెపల్లి రాజు, ధర్మకర్తల మండలి సభ్యులుగా బత్తుల శ్రీశైలం, బోయ రామచంద్రం, బడుగు మాణిక్యం, పాలడుగు వెంకన్న, గుజ్జుల సురేందర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. నూతన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పబ్బు రాజుగౌడ్, పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్ఈఓ చేతుల మీదుగా పిఆర్టీయూ డైరీ ఆవిష్కరణ

*:మాడుగులపల్లి, జనవరి 10 ప్రభాతవార్త*

.మాడుగులపల్లి మండల కేంద్రంలో, శుక్రవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, మాడుగులపల్లి (ఎమ్ ఈ ఓ ) మండల విద్యాధికారి సి ఎచ్ వెంకటమ్మ చేతుల మీదుగా పిఆర్టీయూ( ప్రోగ్రెస్సివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్ ) డైరీ ఆవిష్కరణ చేసినట్లు , పి ఆర్ టీ యూ మాడుగులపల్లి మండల విభాగానికి చెందిన ఉపాధ్యాయులు మద్దిరాల నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్ ఈ ఓ వెంకటమ్మ మాట్లాడుతూ పి ఆర్ టీ యూ నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై , తమ గళాన్ని వినిపించేందుకు పి ఆర్ టీ యూ ముందుండి పోరాడుతుందని మాట్లాడారు.

# పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గులపోటీలు

*మాడుగులపల్లి, జనవరి 10 ప్రభాతవార్త:*

మాడుగులపల్లి మండలంలోని పాములపాడు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా,శుక్రవారం నాడు విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థినీలకు, గెలుపొందిన వారికి ప్రధమ, ద్వితీయ బహుమతులను పాఠశాల హెచ్ఎం లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, శ్రీనివాసులు, కోటిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వెంకట రమణ, సుమలత, ఫీజికల్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా శిబిరం

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 10 ప్రభాతవార్త*



సంసా ్ధన్‌నారాయణపురం మండలంలో ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చేయూతనివా ్వలన్న లక్ష్యంతో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్రం స్వామిజీ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించేందుకు ఇలాంటి ఉచిత శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కేంద్రంలో సుమారు 40 మంది గ్రామీణ మహిళల సాధికారత కోసం రీగల్ రెక్స్‌నాడ్ వారి సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన ఉచిత టూల్స్ కిట్స్, కుట్టు మిషన్లు సమకూర్చారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణా కాలంలో ఎలాంటి అంతరాయం లేకుండా హాజరై నైపుణ్యతను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మందుగుల బాలక్రిష్ణ, కేంద్ర సంచాలకులు లావణ్య, గ్రామస్తులు తదితరులున్నారు.

# ఎంఈఓ చేతుల మీదుగా పిఆర్టీయూ డైరీ ఆవిష్కరణ

*మాడుగులపల్లి, జనవరి 10 ప్రభాత వార్త :*

మాడుగులపల్లి మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాడుగులపల్లి (ఎంఈఓ) మండల విద్యాధికారి సిహెచ్ వెంకటమ్మ చేతుల మీదుగా పిఆర్టీయూ( ప్రోగ్రెస్సివ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్ ) డైరీ ఆవిష్కరణ చేసినట్లు పిఆర్‌టీయూ మాడుగులపల్లి మండల విభాగానికి చెందిన ఉపాధ్యాయులు మద్దిరాల నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటమ్మ మాట్లాడుతూ పిఆర్‌టీయూ నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై తమ గళాన్ని వినిపించేందుకు పిఆర్‌టీయూ ముందుండి పోరాడుతుందని మాట్లాడారు.

## కమిటీల పేరుతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ రైతు భరోసా విడుదల చేయాలని ఎమ్మార్వోకు వినతి

భువనగిరి రూరల్ జనవరి 10 ప్రభాతవార్త



:భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు భరోసా విడుదల చేయాలని తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తాడూరి బాల శంకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాణిక్యం రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను ఎటువంటి ఆంక్షలు లేకుండా మేనిఫెస్టో లో పేర్కొన్న 2 లక్షల వ్యవసాయ రుణమాఫీ, ఎకరాకు 15 వేల రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని, వ్యవసాయ కూలీలకు 12వేలు వెంటనే చెల్లించాలని, రైతు భరోసా వ్యవసాయ కూలీలకు కూడా వర్తింపజేసి, వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ ఇవ్వాలని, అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమ యోజన పథకాన్ని రాష్ట్రంలో వెంటనే అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. రైతుల సమస్యలపై కాలయాపన చేస్తే కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఆకుతోట రామకృష్ణ, ఉడుత భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, రత్నపురం శ్రీశైలం, ఉడుత ఆంజనేయులు, కృష్ణారెడ్డి, ఎండి మహమ్మద్, మంగు నరసింహారావు, కానుకుంట్ల రమేష్, కొలిచెలిమా మల్లికార్జున్, తుమ్మల నాగేష్, తిరుమలేష్, వాస నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యా భారతి పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు

తుంగతుర్తి.జనవరి 10. ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే సంక్రాంతి వేడుకల గురించి నేటితరం చిన్నారులకు అవగాహన కల్పించేందుకు ముందస్తుగా తమ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ పి మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా విద్యార్థులు రంగవల్లుల ముగ్గులు వేశారు. అంతరం భోగి మంటలు వేసి నృత్యాలతో కేరింతలతో సందడి చేశారు ఈ మేరకు పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాలలో వేసిన రంగవల్లులు పలువురిని ఆకట్టుకున్నాయి అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు వెంకట గోపాల్ నజీర్. ఉపాధ్యాయ బృందం లింగమూర్తి సురేష్. సరిత రమేష్. ఉమా. రాధా స్వప్న అనిత మున్ని తోపాటు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

తుంగతుర్తి.జనవరి. 10. ప్రభాతవార్త

సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సిపిఎం రాష్ట్ర మహాసభల మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి లో జరిగే రాష్ట్ర మహాసభల సందర్భంగా 25వ తేదీన సిపిఎం పార్టీ గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు సిపిఎం పార్టీ జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఈ మహాసభకు ప్రజలందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 24 తేదీన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం గారి జ్యోతిని వారి స్వగ్రామం కరివిరాల కొత్తగూడెం నుండి మహాసభకు తీసుకుపోవడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రావాలని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకమిటీ సభ్యులు.బుర్ర శ్రీనివాస్.పులుసు సత్యం.తాటి విజయమ్మ.లింగయ్య.లచ్చమ్మ.దేవరకొండ యాదగిరి.సోమయ్య.మల్లయ్య.చంద్రయ్య.తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత


ఆత్మకూరు (ఎం) జనవరి 10 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన రాగీరు అంజయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు.వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ఆధ్వర్యంలో రూ.5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి నాయకులు మురారిశెట్టి మల్లేశం,జన్నాయికోడె యుగంధర్,ఎద్దు వెంకన్న,బొబ్బిలి అంజిరెడ్డి,రంగ శేఖర్,రంగ స్వామి,రంగ శ్రీను,కట్టేకోల అబ్బసాయిలు,లోడి శ్రీశైలం, రాగటి స్వామి,పాశం మల్లారెడ్డి,కోరే యాదయ్య,ఎలగందుల శ్రీను,కోరే మల్లేష్,రాగటి సత్యనారాయణ, ఎలగందుల మహేష్,కోరే అశోక్,బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులపెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి.

తుంగతుర్తి.జనవరి10. ప్రభాతవార్త



గత ప్రభుత్వ హాయంలో గ్రామ పంచాయతీల్లో పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించాలని మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు లాకావత్ యాకు నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలు లాంటివని ప్రభుత్వాలు చెబుతుంటాయి కానీ వాటి వ్యవస్థను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని అన్నారు. అలాంటి గ్రామ పంచాయతీలకు గత సంవత్సరం నుండి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి పల్లెప్రకృతి వనాలు,క్రీడా ప్రాంగణం, స్మశానవాటికలు, డంపింగ్ యార్డు,వీధి దీపాల నిర్వహణ,ట్రాక్టర్ నిర్వహణ,సీసీ రోడ్డు, డ్రైనేజీ, మిషన్ భగీరథ, స్మశానవాటికలో బోర్ మోటార్, పారిశుద్ధ్య పైపుల లీకేజీ మరమ్మతుల పనుల యం.బి రికార్డు చేసుకొని ఉన్నప్పటికీ పనులపై పెండింగ్ లో ఉన్న బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గత సర్పంచులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం సర్పంచి ఎన్నికలు నిర్వహించాలని లేనిచో గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర వ్యాప్తంగా అడ్డుకుంటామని అన్నారు.

## పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

తిరుమలగిరి జనవరి 10. ప్రభాత వార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో సంక్రాంతి వేడుకల ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండగ గురించి పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముందస్తుగా తమ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ నాగేష్ మాట్లాడుతూ శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా విద్యార్థులు ముగ్గులు వేయడం భోగి మంటలు వేసి నృత్యాలతో సందడి చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. పాఠశాలలో వేసిన ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

రాజాపేట, జనవరి 10 ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశి ఉత్సవం మండల కేంద్రమైన రాజాపేట లో శుక్రవారం ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. దేవత మూర్తులకు సంధిల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు పూలమాలలు అందజేయగా, బల్ల దామోదర్, బెజుగం శ్రీనివాసులు, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, ఆడేపు రాజు, బీర్రు బాలకిషన్ దాతృత్వం ప్రకటించి కార్యక్రమ విజయవంతానికి కృషి చేశారు. ఆలయానికి వచ్చిన భక్త జనులకు ఆలయ అర్చక స్వాములు తీర్థప్రసాదం అందజేసి గోత్రనామార్చనలతో ప్రత్యేక పూజలు చేశారు.

## సేవాలాల్ క్యాలెండరు ఆవిష్కరణ

రాజాపేట, జనవరి 10 ప్రభాతవార్త



సేవాలాల్ మహారాజ్ క్యాలెండర్ ను శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అధ్వరంలో జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ ప్రచురించిన క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు విట్టల్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య లచ్చిరాం నాయక్ మన్యా నాయక్ రమేష్ నాయక్ నరసింహనాయక్ చందు భంగి సీతారాం బాలు హీరాలాల్ మోహన్ లింగా శ్రీనివాస్ హరి శ్రీకాంత్ భాస్కర్ నవీన్ హరి పంగ్య మంత్య నాగరాజు కీర్య అంజనేయులు నరేష్ బిచ్చు శ్రీను గణేష్ వినోద్ శ్రీకాంత్ రాజు జగన్ నామా దేవేందర్ శంకర్ విజయ్ దేవేందర్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## నమిల ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు రంగవల్లుల పోటీలు

రాజాపేట, జనవరి 10 ప్రభాతవార్త



రాజాపేట మండలం నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం రంగవల్లులు, పతంగుల పోటీలు ఘనంగా నిర్వహించారు . ఈ పోటీలలో విజేతలుగా 8వ తరగతి విద్యా ర్థులు మొదటి బహుమతి, పదవ తరగతి విద్యార్థులకు ద్వితీయ బహుమతి, ఆరవ తరగతి విద్యార్థులకు తృతీయ బహుమతి గెలుచుకున్నారు. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి,రాధా రాణి, మహిపాల్ రెడ్డి, మధుసూదన్,వీరస్వామి,సరోజ లు పాల్గొన్నారు.

## సునితా రెడ్డి భాష తీరు మార్చుకో

రాజాపేట, జనవరి 10 ప్రభాతవార్త

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యేను అవమానపరిచే విధంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితా రెడ్డి భాష తీరు మార్చుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకురావడంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులు నింపి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తున్న బీర్ల ఐలయ్యకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చేస్తున్న ప్రచారమే తప్ప వాస్తవాలు లేవన్నారు. ఒక బీసీ బిడ్డ పైన నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

# ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చిన నరసింహుడు

## మట్టపల్లి కి పోటెత్తిన భక్తులు, ఘనంగా లక్ష ఆరెపత్రి పూజ

*మఠంపల్లి జనవరి 10 ప్రభాతవార్త:*

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహుడు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు రెండు తెలుగు రాష్ట్రాల లోని వివిధ ప్రాంతాల నుండి గురువారం సాయంత్రానికి వేలాదిగా భక్తులు మట్టపల్లి కి చేరుకొని శుక్రవారం ఉదయం శ్రీ స్వామివారి ని వైకుంఠ ద్వారం ద్వారా దర్శిం







చుకుని తరించారు వేలాదిగా తరలివచ్చిన భక్తులకు స్వామివారిని దర్శించుకునేందుకు ఎటువంటి ఆటంకం లేకుండా క్యూలైన్ల ను ఏర్పాటు చేసి స్వామివారిని అందరూ దర్శించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఆలయ పాలకవర్గం వారు ఆలయంలో ప్రాతః కాలం నుండి విశేష అర్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమాల ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం లక్ష ఆరెపత్రి పూజ కార్యక్రమంలో వందలాదిగా భక్తులు పాల్గొన్నారు పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారుగరుడ వాహనంపై గ్రామ పురవీధుల్లో కన్నుల పండుగ గ్రామోత్సవాన్ని నిర్వహించారు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలిరావడంతో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలకవర్గం వారు మంచినీటి సౌకర్యం అల్పాహారం ఏర్పాటు చేశారు అంటువ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ సిబ్బందితో ఎప్పటికప్పుడు పరిసరాలను ఎ ి శుభ్రంగా ఉంచారు హుజూర్నగర్ సిఐ జి చరమంద రాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఆర్టీసీ వారు అటు ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణ నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు వివిధ కులాలకు చెందిన అన్నదాన సత్రాలలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు సత్ర నిర్వాహకులు ఉచిత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు శుక్రవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భక్తి విభావరి కార్యక్రమాలను భక్తులు వీక్షించే విధంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయ్ కుమార్ ఆలయ కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్ అర్చకులు భక్తులు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రతిష్టాత్మక పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి పనితీరును మెరుగుపరచుకోవాలి

## క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి అనర్హులకు రైతు భరోసా ఇవ్వద్దు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్ళుగా భావిస్తుంది అన్నారు. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కలెక్టర్లు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని



వారి పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు పరచటంలో ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా భావించిన కులగనను సర్వే 96 పూర్తి చేసిన నేపథ్యంలో కలెక్టర్లను రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వము కులగనన చేసి తీరుతామని ఇచ్చిన హామీని అమలుపరచడంలో కలెక్టర్లు అధికారుల పాత్ర ఎనలేనిది అన్నారు. క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చామన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పర్యవేక్షించాలన్నారు. కార్యాలయాల్లో కూర్చుని పనిచేయాలని భావించుకోవడం సరైనది కాదన్నారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములకు గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారని ప్రస్తుతము ప్రభుత్వము కొంత సవరణలు చేసి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అర్హులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని అర్హత లేని వారిని పక్కన పెట్టాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి అర్హులు కాని వారిని గుర్తించాలని సూచించారు. భూమిలేని వ్యవసాయ



కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నందున సహకరించాల న్నారు. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సూచించారు. ఈనెల 11 నుంచి 15 వరకు పథకాల అమలకు కావలసిన ప్రిపరేటరీ పనులు పూర్తికావించాలని ఆదేశించారు. అర్హుల జాబితాలను కలెక్టర్లంతా ఇన్చార్జి మినిస్టర్లకు అందజేయాలని అన్నారు. జాబితాలను రూపొందించడంలో పారదర్శకతను పాటించాలన్నారు. ఇన్చార్జి మంత్రుల ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాలను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వము పేదల కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా వసతి గృహాలను సందర్శించి రాత్రి బస చేయాలన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మహిళా అధికారులు బాలికల వసతి గృహాలకు వెళ్లి విద్యార్థుల సమస్యలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పి పరిష్కారానికి తోడ్పడాలన్నారు. జనవరి 26 తర్వాత తాను ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలు రాష్ట్ర మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# గీత జ్ఞానంతోనే సామాజిక ఐక్యత సాధ్యం

## యునైటెడ్ మైండ్స్ ప్రాజెక్ట్ ఆవిష్కరణ

*బీబీనగర్ జనవరి 10, ప్రభాతవార్త:*



భగవద్గీత తోనే ఆధ్యాత్మికత ఆత్మ తత్వాన్ని ప్రతి ఒక్కరు ఆచరణలోకి తీసుకు వచ్చినప్పుడు సమాజంలో ప్రేమ శాంతి పెంపొందుతాయని, తద్వారా సామరస్యత నెలకొంటుందని బ్రహ్మకుమారిస్ అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి రాజయోగి బి. కె బ్రిజ్ మోహన్ బాయిజీ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో మూడు ఎకరాల స్థలంలో నిర్మితమైన సైలెన్స్ రిట్రీట్ సెంటర్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యునైటెడ్ మైండ్స్ ఫర్ ఏ బెటర్ వరల్డ్ ప్రాజెక్టుని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమైక్యపరిచే శక్తి గీతా ప్రసారానికి ఉందని, భగవద్గీత లోని ఆత్మ తత్వం ఆధారంగా మనసుని నిర్మలం చేసుకొని తోటి వారిని ఆదరించినప్పుడు వర్గ విభేదాలు పూర్తిగా తొలగిపోయి దేశంలో సుఖశాంతులు పరిఢవిల్లుతాయని చెప్పారు. గీతా సారం ఆధారంగానే సైలెన్స్ రిట్రీట్ సెంటర్ యునైటెడ్ మైండ్స్ ప్రాజెక్టుని ఆవిష్కరించి దీని ద్వారా విస్తృతంగా శాంతి సద్భావనలను పెంపొందిస్తారని తెలిపారు. ప్రకృతి తత్వాలు, పంచభూతాలు నిస్వార్థంగా సేవ చేస్తున్నట్లుగానే వ్యక్తులు కూడా రాజయోగం ఆత్మజ్ఞానంతో ప్రశాంత జీవితాన్ని గడుపుతూ నిస్వార్థంగా తోటి వారికి సహాయ సహకారాలు అందించే స్వభావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ ప్రాజెక్టుని వివిధ ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలు కలిసి ఆచరణలోకి తీసుకురావాలని సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయాలను తెలిపారు. ఈ సమావేశంలో సైలెన్స్ రీట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి కె రాజ్ కుమారి బి కే సునీత, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి వి. నాగిరెడ్డి, ఇంటర్నేషనల్ అడ్వాన్స్డ్ రీసర్చ్ సెంటర్ అసోసియేట్ డైరెక్టర్ పీ. కే జైన్, మణిపూర్ సెంట్రల్ యూనివర్సిటీ ఛాన్సలర్ టి. తిరుపతిరావు, బి. కె భగవతి, బి.కె సరళ, బి. కె నిర్మలలతోపాటు వివిధ రంగాల నిపుణులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

## సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

*మిర్యాలగూడ, జనవరి 10 ప్రభాతవార్త*



ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. దాతల సహకారంతో సేకరించిన టై, బ్యాడ్జి, బెల్ట్లను శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో గ్రీన్‌గార్డెన్ ప్రారంభించి మొక్కలు నాటారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యార్థుల సంక్షేమం కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, ఎంఇఓ బాలునాయక్, ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లురవినాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, దాతలు బేబిరాణి,కుర్ర క్రాంతి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత కృష్ణకాంత్‌నాయక్, సూర్యరామారావు, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పరశురాములు, శారదబాయి, జనార్థన్‌రెడ్డి, లక్ష్మణ్, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్‌తదితరులు పాల్గొన్నారు.